ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 24 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 167 | పేజీలు: 12 | వెల: రూ.5
RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:57 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఈడీ విచారణకు హాజరైన ఐఏఎస్ అధికారి అమేయ కుమార్

హైదరాబాద్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి న్యాయవాదితో కలిసి విచారణకు హాజరయ్యారు. మీడియా కంటపడ కుండా ఉదయం ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల బదిలీపై ఈడీ విచారణ చేపట్టింది. ఇక్కడ రూ.వందల

మిగతా 2లో..

## మూసీ సుందరీకరణ కాదు.. మురికిని నివారించండి

పేదల ఇళ్లను కూల్చడం సరికాదు: ఈటల

హైదరాబాద్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): మూసీ సుందరకీకరణ పేరుతో పేదలను తరిమి వేయవద్దని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పేదల ఇంటిని లాక్కోవడం సరికాదన్నారు. ముందు మూసీలో మురికి చేరకుండా చూడాలన్నారు. బుధవారం సాయంత్రం చైతన్యపురి డివిజన్ పరిధిలోని

మిగతా 2లో..

# ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

- ద్వంద్వ ప్రమాణాలు మంచివి కావు
- పరోక్షంగా చైనాను ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు
- సరిహద్దు గస్తీ ఇరు దేశాల మధ్య ముందడుగు
- బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా చర్చలు
- జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ చర్చలు



మాస్కో,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి' అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబర్ సెక్యూరిటీ అనేది

మిగతా 12లో..

## వయనాడ్ ప్రజలు నా కుటుంబ సభ్యులే

- వారికి సేవచేసేందుకే ఇక్కడికి వచ్చా
- రాజకీయాల కోసం ఇక్కడి రాలేదు
- వయనాడ్ ర్యాలీలో ప్రియాంక వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో నామినేషన్ దాఖలు
- తనలాగే చెల్లిని ఆదరించాలని రాహుల్ పిలుపు
- కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే, రేవంత్, భట్టి

తిరువనంతపురం,అక్టోబర్23(ప్రజాజ్యోతి): వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులతో సమానమని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. వయనాడ్ ఉప ఎన్నిక నేథ్యంలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంక గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించిన ప్రియాంక గాంధీ, అనంతరం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తన కొత్త ప్రయాణాన్ని వయనాడ్‌లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వయనాడ్ వచ్చినట్లు తెలిపారు. రాజకీయానికంటే ఈ దేశం ముఖ్యమన్నారు. సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగారని, ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, వారి సమస్యలను తెలుసు కునేందుకు దేశ వ్యాప్తంగా పర్యటించినట్లు చెప్పారు. వయనాడ్ ప్రజలకు అండగా ఉండేందుకు తాను ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజలతో కలిసి పోరాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి వయనాడ్‌కు వచ్చినట్లు తెలిపారు. వయనాడ్ ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. రాహుల్ మాట్లాడుతూ..తనకులాగే వయనాడ్ నుంచి తన సోదరి ప్రియాంకగాంధీని ఆశీర్వదించాలన్నారు.

మిగతా 2లో..



# కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

డ్యామ్ సేఫ్టీపై కమిషన్ ప్రశ్నల వర్షం

కమిషన్ ముందుకు ఈఎన్‌సీ నాగేందర్



హైదరాబాద్,అక్టోబర్23(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. దాదాపు మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని నాగేందర్‌ను కృశ్చన్ చేసింది. పరిమితికి మించి మ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ

మిగతా 2లో..

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళన

ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ ప్రజల నిరసన

- ప్రజల ఆందోళనతో రామన్నపేటలో ఉద్రిక్తత
- బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్
- ప్రజాభిప్రాయమని చెప్పి అడ్డుకుంటారా
- బిఆర్ఎస్ నేతల అరెస్ట్‌పై మండిపడ్డ కేటీఆర్
- కాంగ్రెస్ నియంతృత్వంగా వ్యవహరిస్తోందని విమర్శలు
- ప్రజాభిప్రాయ సేకరణ ఓ ప్రహసనం
- బిఆర్ఎస్ నేత ముందస్తు అరెస్ట్ దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



రామన్నపేట,అక్టోబర్23(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేటలో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. అదానీ అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానికులు ఆందోళనకు దిగారు. సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు అడ్డుకున్నారు. పోలీసుల నిర్బంధాలను దాడుకు ప్లకార్డులు, నల్లజెండాలతో నిరసనకు దిగారు. పర్యావరణవేత్తల పేరుతో అంబుజాకు అనుకూలంగా మాట్లాడేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారిని తరిమికొట్టారు. పరిశ్రమ పేరుతో తమ బతుకులను బుగ్గి చేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. కంపెనీ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒపుకునేది లేదని తేల్చిచెబుతున్నారు. కాగా, కంపెనీని ఏర్పాటును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా

మిగతా 2లో..

## దూసుకొస్తున్న దావా తుఫాన్

పలు రైళ్లు దారి మళ్లింపు



భువనేశ్వర్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): 'దానా' తుపాను ప్రభావం నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే తాజాగా మరికొన్ని రైళ్లను రద్దు చేసింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు పేర్కొంది. 23, 24, 25, 26, 27, 29 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తుపాను నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య

మిగతా 12లో..

# దీపావళి నుంచి 3 ఉచిత.. గ్యాస్ సిలిండర్లు

ఉచిత ఇసుక సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దు

- ఇసుక అక్రమంగా విక్రయిస్తే పిడి యాక్ట్
- కొరత ఉన్న ఐదు జిల్లాల్లో ఇసుక పాయింట్ల ఏర్పాటు
- విశాఖ శారదాపీఠం భూముల కేటాయింపు రద్దు
- ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు
- ఎపి కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు



అమరావతి,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ఎపి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చంద్రబాబు చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు,

మిగతా 2లో..

## నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

తన పరువు ప్రతిష్టలకు భంగంకలిగిందని వెల్లడి

కొండా సురేఖ ఆరోపణలపై వాంఙ్మూలం

హైదరాబాద్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): పరువునష్టం దావా కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు ఆయన స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం

మిగతా 12లో..

## బిసి సమస్యలకోసం పార్లమెంట్ ముట్టడి

26న ముట్టడి కార్యక్రమం చేపడతామన్న కృష్ణయ్య

హైదరాబాద్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): బీసీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న బీసీలతో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. బీసీలకు సామాజిక న్యాయం చేయకపోతే కేంద్రంపై మిలిటెంట్ పోరాటం

మిగతా 12లో..

## ప్రతిష్టకు భంగం కలిగించిన బండి సంజయ్

- లీగల్ నోటీసులు పంపించిన కేటీఆర్
- నీ తాటాకు చప్పుళ్లకు భయపడే వాళ్లం కాదు
- నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా
- నువ్వెంత సుద్దపూసో.. ప్రజలకు తెలుసు
- కేటీఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం



హైదరాబాద్,అక్టోబర్23(ప్రజాజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ కామెంట్స్ నిరాధారమైనవని, తనపై తప్పుడు ఆరోపణలని వెల్లడించారు. ఆయన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు. తనను అప్రతిష్ట పాలు చేయాలన్న దురుద్దేశతంతోనే ఆయన కామెంట్స్ చేశారని నోటీసులో కేటీఆర్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే

మిగతా 2లో..

## 28నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన

మాజీ ఎంపీ హనుమంతరావు వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): తెలంగాణ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. ఈనెల 28నుంచి అధికారుల ఇళ్లకు వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు. కులగణన జరగాలని చెప్పిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, గణన జరిగితే వెనకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఎప్పుడో చెప్పాలని మాజీ ఎంపీ అన్నారు. రైతులు, విద్యార్థులు ఇలా అందరి సమస్యలు తెలిసిన నాయకుడు

మిగతా 2లో..

# గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్

చేసిని వారిని.. చేయించిన వారినీ వదలబోం

మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

హైదరాబాద్,అక్టోబర్23(ప్రజాజ్యోతి): జగిత్యాలలో కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, దోషులను వదిలేది లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మర్డర్ ఎవరు చేసినా.. ఎవరు చేయించినా వదిలేది లేదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని తెలిపారు. జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య, ఆ తరువాత జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డితో ఇప్పటికే పీసీసీ చీఫ్ మాట్లాడారని తెలిపారు. జీవన్ రెడ్డితో నేను కూడా మాట్లాడుతా అని మంత్రి చెప్పారు. జీవన్ రెడ్డి పార్టీలో అత్యంత సీనియర్ నేత అని... ఆయన సేవలను తాము వినియోగించుకుంటామన్నారు. పార్టీలో జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలిగించమని వెల్లడించారు. చనిపోయిన బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి కంటే ముందే మా కుటుంబం కాంగ్రెస్‌లో ఉంది. గంగారెడ్డి హత్యకు నాకు సంబంధం లేదని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. వేరే కారణాలతోనే గంగారెడ్డి హత్య జరిగిందన్నారు. గంగారెడ్డి హత్యతో కొందరు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. తాను జగిత్యాల అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. గంగారెడ్డి హత్యపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిందే అని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గంగారెడ్డి హత్యకు నిరసనగా జగిత్యాలలో నిరసనలు కూడా చేపట్టారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత, ఎక్షగ్రేషియా చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ

**- భద్రత పథకం ద్వార పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా**
**- ఇటీవల మరణించిన కుటుంబానికి భద్రత చెక్కుల అందజేసిన జిల్లా ఎస్పీ**

వనపర్తి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):

పోలీస్ భద్రత పథకం పోలీస్ కుటుంబాలలో కొత్త వెలుగులు నింపుతూ, ఆర్థిక భరోసా కల్పిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుదవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సివిల్ కానిస్టేబుల్ ఉ



మ్మాల బాలరాజు, పీసి–3195 కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన 15,95,800/– చెక్కును బాలరాజు భార్య మంజుల, పిల్లలకు, వారి టుంబసభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భద్రత చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అదే విధంగా భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమములో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, బిసిఆర్బి ఎస్సై, సెక్షన్ సూపర్డెంట్, రాజవర్ధన్ ఉన్నారు.

## గంజాయి డ్రగ్స్ ని నిర్మూలిద్దాం యువతరాన్ని కాపాడుకుందాం - నవ సమాజాన్ని నిర్మిద్దాం

**మాదక ద్రవ్యాల బారిన పడొద్దు...**

**వైజ్ఞానికతను నమ్ముదాం.. మూఢనమ్మకాలను తిప్పికొడదాం...**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా:జ్యోతి అక్టోబర్ 23: ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ,విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ రామ్ లాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాములు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మొహ్మద్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్ లాల్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని వారు అన్నారు. దేశంలో వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం ఉందని అన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యల వినియోగం వలన యువత శక్తి పెడదరిన పడుతుందని చెప్పారు. డ్రగ్స్ గంజాయి వాడటం వంటి మత్తు వేసనకు దూరం చేయకుండా సమాజం అభివృద్ధి చెందదని వారు సూచించారు. బడి పిల్లల నుండి యూనివర్సిటీ స్టూడెంట్స్, రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు మరియు సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఈ మత్తుకు బానిసలు అవుతున్నారని గుర్తు చేశారు. నేటి సమాజంలో గంజాయి కొనడానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతేర్చిన ఉదంతాలు ఎన్నో సమాజంలో కనిపిస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ కి ఆలవాటు పడిన వారికి మానవ ప్రపంచంతో సంబంధాలు ఉండవని సూచించారు విచక్షణ కనిపించదని అన్నారు. నేటి యువత డ్రగ్స్ మాయలో పడి అక్రమ వినియోగానికి చట్టవిరుధ్యమైన డ్రగ్స్ రవణకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. డివైఎఫ్ఐ, విజ్ఞాన దర్శిని జిల్లా కార్యదర్శులు మొహ్మద్ అలీ, కనుకప్ప మూఢనమ్మకాల నిర్మూలనపై ప్రజలను చైతన్యం చేయడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. నేటి కంప్యూటర్ యుగంలో కూడా చాలామంది మూఢనమ్మకాలను నమ్ముతున్నారని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. మూఢనమ్మకాలతో నష్టాలు, కష్టాలను వివరిస్తూ మంత్రాలు, చేతబడుల పేరుతో మోసం చేస్తున్న తీరును విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సైన్స్ పై పట్టు సాదించాలన్నారు. మూఢనమ్మకాలు అనేది అబద్ధపు కల్పన, ప్రతిదీ సైన్స్తో ముడిపడి ఉందని, దీంట్లో ఎలాంటి నిజాలు లేవని, వీటిని నమ్మకూడదని అవగాహన కల్పించారు.మంత్రాలు లేవని, అవి అపోహలు మాత్రమేనని తెలియచేస్తూ దొంగ బాబాలు చేసే కొన్ని అంశాలను విద్యార్థులకు చేసి చూయించారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు

**జాతీయ రహదారి పై ప్రమాదాలు జరిగిన వెంటనే 1033 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలి**

**అమ్మాయిల భద్రత కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబరును వినియోగించుకోవాలి**

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్23(ప్రజా జ్యోతి):జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం ఐ.డి.ఒ.సి. సమావేశ మందిరంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తరపున జిల్లాలోని అన్ని మండలాల స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు తమ పరిధిలో ఉన్న రోడ్లు ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యల పై ఒక్కో మండలం వారీగా పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ముఖ్యంగా వనపర్తి జిల్లా ద్వారా వెళుతున్న జాతీయ రహదారి పై బ్లాక్ స్పాట్ లను, జిల్లా రహదారులు, మున్సిపాలిటీల్లో గల రోడ్డు ప్రమాదాల స్థలాలను గుర్తించారు.జాతీయ రహదారి పై వెల్టూర్ జంక్షన్, పాలెం జంక్షన్, మదర్ థెరిసా కొత్తకోట కూడలి, ఆమడబాకుల, నాటేవల్లి, తోమాల పల్లి, ఆనంద భవన్ జంక్షన్ పెబ్బేరు, మోడరన్ హైస్కూల్ పెబ్బేరు, రాంగాపూర్ కూడలి లను ప్రధాన ప్రమాద స్థలాలుగా గుర్తించారు.గుర్తించిన ఈ బ్లాక్ స్పాట్ లలో సూచిక బోర్డులు, బ్లింకింగ్ లైట్లు, హై మాస్ట్ లైట్, తెల్ల రంబల్ స్టిక్స్, వాహనాలు పార్కింగ్ స్థలం వంటివి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రోడ్డు ఆక్రమణకు గురి అయి ఉంటే వెంటనే నోటీసులు జారి చేసి తొలగించాలని ఆదేశించారు.జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో, మండల స్థాయి రోడ్డు ఎక్కడెక్కడ ప్రమాద స్థలాలను గుర్తించారో అక్కడ కూడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్ ల ఏర్పాటు, రాత్రి వేళల్లో కనిపించడానికి హై మాస్ట్ లైట్ ఏర్పాటు, రోడ్డు మలుపుల్లో ముళ్ళ పొదల తొలగింపు వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు ఫ్లెక్సీ లు, ఇతరత్రా అడ్డంకులు, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి మున్సిపాలిటీ పరిధిలోని ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లలో సెల్లార్ లు ఖచ్చితంగా ఉండాలని, సెల్లర్లను వాహనాలు పార్కింగ్ చేసేందుకు మాత్రమే ఉపయోగించే



విధంగా చూడాలని ఆదేశించారు.ద్విచక్ర వాహనాల పై ముగ్గురు ప్రయాణించడం, ఆటో రిక్షాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం తరచుగా చూస్తుంటామని అలాంటి వాటిపై కేసులు నమోదు చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. కొత్తగా వాహన లైసెన్స్ పొందిన వారికి, లైసెన్సు తీసుకోవాలనుకునే వారిని, గుర్తించి ట్రాఫిక్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారి పై ప్రమాదాలు జరిగిన వెంటనే 1033 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలి జాతీయ రహదారి పై ప్రమాదం జరిగిన వెంటనే తక్షణ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 1033 కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ నెంబరును విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.108 కు ఫోన్ చేయడం, క్షత గ్రాతులకు సి.ఆర్.పి చేయడం, దగ్గరలోని ఆసుపత్రికి పంపించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్డు ప్రమాదం జరిగిన చోటికి ఆర్.టి. ఒ, వైద్య అధికారులు, పోలీస్ అధికారులు చేరుకొని తగు నివేదికలు సిద్ధం చేసి ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.రోడ్ల పై నడిపే కేజ్ వీల్ వాహనాలను గుర్తించి కేసుతో పాటు వాహనం సీజ్ చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారుల సహకారం తీసుకొని కేజ్ వీల్ వాహనాలను గుర్తించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యల పై నివేదిక సమర్పించడం తో పాటు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. అమ్మాయిల భద్రత కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబరును వినియోగించుకోవాలి బాల్య వివాహాలు అరికట్టేందుకు ఈ వారం పొడవునా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.బాల్య వివాహాలు నివారించేందుకు అన్ని మండలాల్లో మండల స్థాయి కమిటీ లు, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్లు, పోలీస్ ఇన్స్పెక్టర్ లు,పంచాయతీ సెక్రటరీ లు బాల్య వివాహాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత తల్లిదండ్రులు, వివాహంలో పాలుపంచుకునే వారందరి పై కేసులు పెట్టాలని సూచించారు.పెళ్లి పెద్దలు,బ్రాహ్మణులకు,ముస్లింలలో పెళ్లి చేసే పెద్దకు,పాస్టర్లకు బాల్య వివాహాల పై అవగాహన కలించాలని వారు దగ్గరుండి పెళ్లి చేస్తే కేసులు బుక్ చేయాలని ఆదేశించారు.ప్రతి నెల 30 వ తేదీన నిర్వహించే సివిల్ రైట్ డే రోజుల బాల్య వివాహాల నియంత్రణ, అవగాహన కొరకు సైతం వినియోగించుకోవాలని సూచించారు.బాల్య వివాహాలు జరిగిన,అమ్మాయిల ఇవ్ టీజింగ్ జరిగిన, అమ్మాయిల పై జరిగే ఎలాంటి హింసల కైన 1098 కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.



**జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి – జిల్లా కలెక్టర్**

ఆదర్శ్ సురభి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం అనంతరం అక్కడే మాదక ద్రవ్యాల నివారణ పై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల తయారి,వినియోగం పై డేగ కన్ను ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఇప్పటికే అన్ని పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగిందనీ, కమిటీ సభ్యులను ఎప్పటికప్పుడు ఉత్తేజపరుస్తూ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై అవగాహన కొరకు కొత్తకోట లో ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా లైసెన్స్ పొందే వారికి ట్రాఫిక్ నియమాల పై అక్కడ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.దొంగతనాలు అరికట్టేందుకు, ఇతర సామాజిక భద్రతకు అవసరమైన సి.సి. కెమెరాలు సమకూర్చుకునేందుకు జిల్లా కలెక్టరు అవసరమైన మేరకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, రోడ్లు భవనాలు కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, ఆర్డీఓ పద్మావతి, ఆర్టీఏ మానస, జాతీయ రహదారుల అధికారులు,పంచాయతీ రాజ్ ఈ. ఈ మల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, డా .సాయినాథ్ రెడ్డి, అందరూ ఎస్.ఐ లు,తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ సర్వే ను వేగవంతం చేయాలి

**-వారం వారం సర్వే పనులపై సమీక్ష నిర్వహించాలి, అవసరం మేరకు సిబ్బందిని పెంచాలి**
**-అదనపు కలెక్టర్ సర్వే పనులను పర్యవేక్షించాలి.**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ అక్టోబర్ 23( ప్రజా జ్యోతి ప్రతినిధి)

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత పథకం మరియు మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్యాకేజ్ 29 లో గల భూ సేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన కే ఎల్ ఐ, పాలమూరు రంగారెడ్డి సాగు నీటి ప్రాజెక్టుల పనుల నిర్మాణానికి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులను అదనపు కలెక్టర్ కే సీతారామారావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, సాగునీటి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్సీ సత్యనారాయణ రెడ్డి, ఈఈలు, డిఈలు, ఆర్డీవోలు తహసిల్దార్లు, ఏజెన్సీలు, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లాలోని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కావున సంబంధిత శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేసి భూ సేకరణ ను పూర్తి చేయాలని తెలియజేశారు. జిల్లాలో ప్రాజెక్టు పరిధిలోని ఉన్న ప్యాకేజీలో భూ సేకరణ పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. పాలమూరు రంగారెడ్డిఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని,
ఇప్పటి వరకు సేకరించిన ఇంకా మిగిలిపోయిన భూముల వివరాలను నెల లోపు పూర్తి చేయాలని సూచించారు.
నాగర్ కర్నూలు జిల్లాలోని నిర్మాణమవుతున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణతో పాటు మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ 29 లో 132 ఎకరాల భూమి సర్వే చేయాల్సి ఉందని, ఇరిగేషన్ అధికారులు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏజెన్సీలు కలిసి భూమి యజమానులతో మాట్లాడి త్వరగా భూ సేకరణ సర్వే చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధుల, తహసీల్దార్ ల సహకారంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పనులపై మండలా, గ్రామాల స్థాయిలో రిపోర్టులు సిద్ధం చేయాలని, వారం వారం సమావేశాలు నిర్వహించి పురోగతిపై నివేదికలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసే అందించాలన్న లక్ష్యంతో ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు వెళ్లేందుకు రెవిన్యూ సాగునీటి ప్రాజెక్టు అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పలు సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు పలు రకాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు కలెక్టర్ స్పందించి, సమస్యలను అన్నిటిని పరిష్కరించేందుకు, స్వయంగా తను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

## మోడల్ అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్ 23:
నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లో కొనసాగుతున్న మోడల్ (ప్రీ స్కూల్) అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ఆ కేంద్రంలోని నర్సరీ, ఎల్ కేజీ లలో అంగన్వాడి టీచర్లు చిన్నారులకు ఆటల ద్వారా చెబుతున్న పాఠాలను ఆమె పరిశీలించారు. కేంద్రంలో ఎంతమంది చిన్నారులు ఉన్నారని, అంగన్వాడి కేంద్రాన్ని ప్రీ స్కూల్ గా మార్చిన తర్వాత





ఎలాంటి మార్పు వచ్చిందని డి డబ్ల్యు ఓ జయను అడిగారు. ప్రీస్కూల్ ఏర్పాటు చేయడంతో పిల్లల సంఖ్య చాలా పెరిగిందని, తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లకు బదులుగా ప్రీ స్కూల్ కు తమ పిల్లలను పంపిస్తున్నారని జయ తెలిపారు. చిన్నారులను నర్సరీ, ఎల్ కే జీ లలో ఎలా కూర్చోబెడుతున్నారని కలెక్టర్ అడగగా, చిన్నారుల వయసును బట్టి ఆయా తరగతులకు ఎంపిక చేసుకుంటున్నామని అంగన్వాడి టీచర్లు తెలిపారు. తర్వాత కలెక్టర్ ప్రీస్కూల్ లోని వంటగదిని, నిత్యవసర సరుకులు, గుడ్లను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అయితే రూ. 5 లక్షలతో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఓ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిడబ్ల్యుఓ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మండలంలోని జాజాపూర్ ఎస్సీ వాడలో గల మరో అంగన్వాడి ప్రీ స్కూల్ కు వెళ్లి అక్కడి చిన్నారుల బోధన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆ కేంద్రంలో గోడలపై రాసిన తెలుగు, గణితం, ఇంగ్లీష్ భాషల అక్షర మాలను చూసి, పెద్ద పెద్ద అక్షరాలతో అక్షరమాలలు ఉండాలని కలెక్టర్ సూచించారు. ఓ చిన్నారి చెప్పిన కోడి పిల్ల కథను విని ఆ చిన్నారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కేంద్రంలో రాసిన పక్షుల పేర్లు తప్పుగా ఉండటాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. కాగా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రంలో శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారని అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం వెలుపల కూడా చిన్నారులను ఆకర్షించే విధంగా బొమ్మలు వేయించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డి డబ్ల్యు ఓ జయ, సిడిపిఓ వెంకటమ్మ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించక పేద విద్యార్థులు చదువులకు దూరం

**- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్**

వనపర్తి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్ విమర్శించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ముందుగా వనపర్తి కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ. 7600 కోట్లు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్, ఏఐటీయూసీ నేతలు శ్రీరామ్, గోపాలకృష్ణ మాట్లాడారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. పాసైన విద్యార్థుల పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదనీ, ఇటీవల 1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ పద్ధతినే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుందని ఇది సరికాదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించకుంటే విద్యార్థులకు సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




అనంతరం కలెక్టర్ ఆఫీసులో ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు అరవింద్, భాను ప్రకాష్, చరణ్, గణేష్, జస్వంత్, బన్నీ, శివ యాదవ్, శివ ,భాను తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా పరిస్థితి ప్రజాజ్యోతి అక్టోబర్ 23:
నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థుల కోసం అన్ని వసతి సౌకర్యాలతో వసతి గృహాన్ని సిద్ధం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నారాయణపేట పట్టణంలోని బృందావన్ కాలనీలో గల గొల్ల బాలప్పకు చెందిన బహుళ అంతస్తులో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన వసతి గృహాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. విశాలమైన ఒక్కో గదిలో ముగ్గురు విద్యార్థులు ఉండేలా కల్పించిన వసతులను ఆమె పరిశీలించారు. మూడు అంతస్తుల వసతి గృహ భవనాన్ని, వసతులను చూసిన కలెక్టర్ లిఫ్టు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అలాగే వసతి గృహ%శీ%లోని గదులలో సెల్ చార్జింగ్ సాకెట్లు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు ఉండాలని, వసతి గృహం చుట్టూ కట్టుదిట్టమైన



ప్రహరిని ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలన్నారు. వసతి గృహం ఆవరణలో యోగా, జిమ్ ఏర్పాటు కోసం సీసీ స్లాబ్ వేయించాలని ఆదేశించారు. వసతి గృహంలో జరుగుతున్న లిఫ్ట్ నిర్మాణం, ప్లంబింగ్, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సేఫ్టీ తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, అపార్ట్ మెంట్ యజమాని, కాంట్రాక్టర్ గొల్ల రవి పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా సంగెం ఎస్సై...



**సంగెం,అక్టోబర్23(ప్రజాజ్యోతి):** ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గుండేటి మహేష్ (చింటూ) కుటుంబ సభ్యులను బుధవారం రోజున సంగెం ఎస్సై ఎల్.నరేష్ పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి రమేష్,ఆగపాటి రాజు ఏపీఆర్, గుండేటి శ్రీకర్,చిలకలపల్లి అనిరుద్,గుండేటి లవ్ కుమార్,గుండేటి కోర్నెల్,గుండేటి రాజు,కుమార్,భాస్కర్,ప్రవీణ్,తదితరులు ఉన్నారు

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాం



**జనగామ జిల్లా అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):** జనగామ కేంద్రంలో 27 వార్డులో రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథ కానికి సంబంధించిన సర్టిఫికెట్‌ను వార్డులో ఎంపికైన లబ్ధిదారుల కు ఐడి కార్డులు సర్టిఫికెట్లు జనగామ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మ హంకాళి హరిశ్చంద్ర గుప్త బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ అందజేశారు. కార్యక్రమంలో లగిశెట్టి వీరలింగం వంగాల రవి ఎర్రం ప్రసాద్ శ్రీకాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## రక్తంతో కొండా మురళి చిత్రపటం

**✻ కొండా జన్మదినం సందర్భంగా అభిమానం చాటుకున్న భూక్య మోతిలాల్ నాయక్**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు వరంగల్ నగరంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన కొండా వీరాభిమాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఉద్యమకారుడు భూక్య మోతిలాల్ నాయక్ కొండా మురళీ పై ఉన్న అభిమానాన్ని చాటుకునేందుకు తన రక్తంతో కొండ మురళి చిత్రపటాన్ని గీశాడు. హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మేఘా రక్తదాన శిబిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు తాను రక్తంతో వేసిన చిత్రపటాన్ని అందించి తన అభిమానాన్ని మరొకసారి చాటుకున్నాడు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ ను మంత్రి సురేఖతో పాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తన ప్రియతమ నేత కొండా మురళీధర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా కన్వీనర్‌గా గడ్డం స్వరూప ఎన్నిక



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 23** జయశంకర్ భూపాల పల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారుల విభాగం జిల్లా కన్వీనర్ గా గడ్డం స్వరూప ను ఎన్నికున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షులు చీమ శ్రీనివాస్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గడ్డం స్వరూప మాట్లాడుతూ కళాకారుల సమస్యల పరిష్కా రం కోసం కష్ట పడుతానని, ఉద్యమ కళాకారులను ప్రభుత్వం ఆదు కోవాలని అన్నారు. రాజకీయ పార్టీ లకు కళాకారుల దుం దాం ఆట పాట లేకుండా ఏ కార్యక్రమం జరగదని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకా లను కూడా ప్రజల్లోకి తెలపడానికి కళాకారులు ఎంతో కష్టపడుతున్నా రని తెలిపారు.కళాకారుల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తామని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి, కన్వీనర్ యొల్ల పోశెట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 23.** బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిదిలోని హనుమాన్ నగర్ - 2 అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఆయన అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ, పిల్లల హాజరు, పిల్లలు, బాలింతలు, గర్భిణిలకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో పాటిస్తున్న ఆహార నాణ్యత, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు బాలల భవిష్యత్తును నిర్మించడంలో ముఖ్య పాత్ర వహిస్తాయని అన్నారు. చిన్నారులకు క్రమం తప్పక ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించాలని, ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని, బాలామృతం అందించాలని సూచించారు.ప్రతి అంగన్ సిబ్బంది చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలాగే అంగన్ వాడి కేంద్రానికి వస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు సిబ్బంది అంగన్ వాడి కేంద్ర సమస్యలను తెలియచేశారు. కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు కల్పిస్తామని, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫ్రీ స్కూల్ చిన్నారులకు మెప్మా ద్వారా యూనిఫామ్స్ అందచేస్తామని తెలిపారు. క్రమం తప్పక అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి సేవలను పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


# బైకును ఢీ కొట్టిన టిప్పర్ దంపతులకు గాయాలు

**✻ టిప్పర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.. స్థానిక ప్రజలు**



**భీమదేవరపల్లి అక్టోబర్ 23 ప్రజాజ్యోతి** బైకును అతివేగంగా వచ్చి ఢీ కొట్ట గా దంపతులకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గురువారం మండలంలోని భీమదేవరపల్లి క్రాస్ రోడ్డు వద్ద అతివేగంగా అజాగ్రత్తగా మట్టి లారీ బైక్ పై వెళుతున్న దంపతులను ఢీకొట్టగా దంపతులకు తీవ్ర గాయాలు కావడంతో తీవ్ర గాయాలు కావడంతో వారినీ స్థానికులు ఆసుపత్రికి తరలించారు.మల్లంపల్లి గ్రామానికి చెందిన మేకల కొమురయ్య, అతని భార్య జయ బైక్ పై ముల్కనూరుకు వెళ్తున్నారు. వెనుకనుండి మొరం లోడుతో వస్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చి ఎదురుగా వెళ్తున్న బైక్ ను తప్పించబోయి టిప్పర్ బోల్తా పడి టిప్పర్ వాహనం బైక్ కు తగలడంతో దంపతులు కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా కొమురయ్య, జయలను అత్యవసర చికిత్స నిమిత్తం హుస్నాబాద్ కు తరలించారు. కొమురయ్య కు చేయి విరగగా, అతని భార్య జయ తలకు తీవ్ర గాయమైంది. పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ముల్కనూర్ హుస్నాబాద్ రోడ్డుపై గత కొన్ని నెలలుగా 24 గంటలు నిర్విరామంగా, అతివేగంగా, అజాగ్రత్తగా టిప్పర్ వాహనాలు నడుస్తున్న గతంలో ఎంతోమంది ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అతివేగంగా నడుపుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల నమోదుపై సమీక్ష



- భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదులో వేగం పెంచండి
- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదులో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ బుధవారం డిప్యూటీ కమిషనర్ లతో భువన్, ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల నమోదు పరిశీలనపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదు తీరును ఆన్లైన్ ద్వారా పరిశీలించిన కమిషనర్ అనంతరం మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)ప్రతిరోజు 150 దరఖాస్తులు భువన్ ఆప్ ద్వారా నమోదు చేసేలా చూడాలని అన్నారు. ప్రస్తుతం సుమారు 40 వేల దరఖాస్తులు నమోదు లక్ష్యంగా ఉన్నాయని నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా డిప్యూటీ కమిషనర్లు నిత్యం పర్యవేక్షించి వేగంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని, టిపిఎస్ లు, వార్డు ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిశీలన పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరకాసుర వధ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ

- **ఆహ్వాన పత్రం అందజేసిన ఉత్సవ కన్వీనర్ మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** నగరంలోని కరీమాబాద్ ఉర్సు గుట్ట కుడా మైదానంలో అక్టోబర్ 30వ తేదీ దీపావళి పండుగ సందర్భంగా నరక చతుర్దశి రోజున నిర్వహించే ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కన్వీనర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఉత్సవాలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతున్నందున ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు, విద్యుత్ అలంకరణ తదితర ఏర్పాట్లు అందించాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ నరకాసుర వధ ఉత్సవాలను ప్రజలు వీక్షించడానికి అన్నిరకాల సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరవుతానని ఉత్సవ కమిటీ తెలిపిన విధంగా అధికారులకు తెలియపరచి సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవ కరపత్రంలను మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉత్సవ కార్యదర్శి శతపతి శ్యామలరావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, అన్న కుమారస్వామి, మరుపల్ల శివ, తౌటం నర్సింహా, దాసరి రాజు లు ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు

- కొండా మురళి వర్ధిల్లాలి, లాంగ్ లీవ్ కొండా మురళి నినాదాలతో హోరెత్తిన వరంగల్ నగరం
- వేడుకల్లో పాల్గొన్న కొండా మురళీధర్ రావు సతీమణి, మంత్రి కొండా సురేఖ
- మంత్రి కొండా సురేఖపై పూలవర్షం కురిపించి, గుండెల్లో గూడుకట్టుకున్న అభిమానాన్ని చాటుకున్న 'కొండా' అభిమానులు
- 'కొండా' అభిమానులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పునరుద్ఘాటించిన మంత్రి సురేఖ
- శాంతి కపోతాలను ఎగురవేసి శాంతి స్థాపనకే తమ పోరాటమని సంకేతాలిచ్చిన మంత్రి సురేఖ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను వరంగల్ నగర వ్యాప్తంగా అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, కొండా అభిమానులను ఆత్మీయంగా పలకరించారు. మంత్రి కొండా సురేఖ రాకను పురస్కరించుకుని పార్టీ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. అభిమానులు పూలవర్షం కురిపించి కొండా కుటుంబంపై గుండెల్లో గూడుకట్టుకున్న తమ అభిమానాన్ని, ప్రేమను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని తమది జగమంత కుటుంబమని చాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ శాంతి కపోతాలను ఎగురవేసి శాంతి స్థాపనకే తమ పోరాటమని సంకేతాలిచ్చారు. కొండా ము రళి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరం హంటర్ రోడ్ లోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో బుధవారం 'కొండా' అభిమానులు 5 వేల మందితో నిర్వహించిన రక్తదాన శిబిరం లో ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ పాల్గొని కేక్ కట్ చేసారు. అభిమానుల కోలాహలం మధ్య కొండా మురళి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొండా కుటుంబం అభిమానులు, అనుయాయులు 'కొండా' కుటుంబంలో భాగమని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వేడుకల్లో పాల్గొనడానికి వేలాదిగా తరలి వచ్చిన అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 5000 మందితో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయమని కాంగ్రెస్ నాయకులను మంత్రి సురేఖ అభినందించారు. కొండా మురళి పై అభిమానంతో రక్తదానం చేసిన వారికి మంత్రి సురేఖ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొండా మురళి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేసి సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన అభిమానులను సదా గుండెల్లో పెట్టి చూసుకుంటామని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. రక్తదానం ఓ గొప్ప కార్యమని, రక్తదానంతో ఆపదలో వున్న వారికి రక్తాన్ని అందించడమే కాకుండా, రక్తదానంతో కొత్త రక్తం చేరి మన ఆరోగ్యం కూడా బాగుపడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొండా అభిమానులకు మంత్రి సురేఖ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సంపేట రోడ్ లోని కోటగండి లో కొలువైన మైసమ్మ అమ్మవారు, సాయిబాబా దేవాలయాన్ని మంత్రి కొండా సురేఖ సందర్శించి, కొండా మురళీధర్ రావు పేరుపై ప్రత్యేక పూజలు చేపించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు భరత్ ఆధ్వర్యంలో కొమ్మాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కొండా అభిమానులు లేబర్ కాలనీలో చేపట్టిన పండ్ల పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొని, అభిమానులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కొండా అనుయాయులు, కార్పోరేటర్లు మరియు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీల విజేతలకు అభినందనలు



**వర్ధన్నపేట అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 28,30 తేదిల లో వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామం నందు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన అండర్ 14,17 సం,, కోకో కబడ్డీ వాలీబాల్ కేటగిరి వర్ధన్నపేట జోనల్ స్థాయి సెలక్షన్ కమ్ టోర్నమెంట్ వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన 12మంది కట్ర్యాల పాఠశాల విద్యార్థులు ఈ నెల 29,30 తేదీల లో , ఓ సిటీ స్టేడియం వరంగల్ నందు జరిగే జిల్లా స్థాయి టోర్నమెంట్ల లో పాల్గొంటున్న సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు వర్ధన్నపేట ఎంఈఓ ఎం. శ్రీధర్ పాఠశాల ఏఏపిసి చైర్మన్ కేతమ్మ , ఎస్ జి ఎఫ్ ఐ వర్ధన్నపేట జోనల్ కార్యదర్శి జి సోమన్న పిడి స్కూల్ టీచర్లు విద్యార్థులను అభినందించారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ప్రారంభించిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మట్వాడ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం నగరంలోని ఐఎంఏ హాలులో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ప్రారంభించారు. మట్వాడ, ఇంతజార్గంజ్, మిల్స్ కాలనీపోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డీసీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్త్ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, ఇన్స్పెక్టర్లు తుమ్మ గోపి, షుకూర్, జూలూరు వెంకటరత్నం తో పాటు యం.జి.యం రక్తనిది ఇంచార్జ్ మేరీ మరియు ఎస్.ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం,అక్టోబర్ 23.** ప్రజాజ్యోతి మండల కేంద్రానికి చెందిన గజ్జెల హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతనిని మరియు బౌతు మల్లయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మహబూబ్ పల్లిలో ఇనుకొండ నారాయణ రెడ్డి మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మరియు రేగులగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## వరంగల్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయండి



**మరిపెడ,అక్టోబర్23 (ప్రజా జ్యోతి)** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 26 న హంటర్ రోడ్లోని డి కన్వెన్షన్ జరుగు ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయడం కోసం బుధవారం మరిపెడ మండల కేంద్రంలో మాదిగ కుల పెద్దలతో మరియు యువకులతో సమావేశంఎమ్మార్పీఎస్ మండల కన్వీనరు గుగ్గిళ్ళ నవీన్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా శాగంటి రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 26న జరుగు సమావేశానికి మరిపెడ నుండి మాదిగలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జనకస్వామి మాదిగ,ఇరుగు పార్థు మాదిగ,అశోక్ మాదిగ,కవి మాదిగ, ప్రభాకర్ మాదిగ,నవీన్ మాదిగ, ఏడెల్లినిఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రాయపర్తి మండలం అక్టోబర్ 23 ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుదవారం రాయపర్తి మండల కేంద్రంలో అల్లాడి సతీష్ గారి తండ్రి అల్లాడి చంద్రమౌళి, మైస రమేష్ భార్య మైస జయలక్ష్మి ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మలో పాల్గోని వారి చిత్రపటాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.అర్.ఏస్. పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య బి.అర్.ఏస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, బి.అర్.ఏస్ పార్టీ బి.సి సెల్ మండల ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రజాపాలనతో మంచి రోజులు

కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం

అధికారం లేక... మతిభ్రమించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

తుంగతుర్తి లో 17 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ ఏర్పాటుకు కృషి

తుంగతుర్తి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజాపాలన కార్యక్రమంతో ప్రజలకు మంచి రోజులు వచ్చాయని, అందుకు ఉదాహరణ హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న మూసీ నదిని పునర్జీవనం చేసి ఆ పరిసరాల్లో ఉన్న పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐసిడిఎస్,జిల్లా వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆలివ్ కంపెనీ సౌజన్యంతో 39 మంది వికలాంగులకు బ్యాటరీతో కూడిన ట్రై సైకిళ్లు అందజేసి మాట్లాడారు. వికలాంగులు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఏజెండాగ పనిచేస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. తాను నియోజకవరర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని అందులో భాగంగానే వెలుగుపల్లి వద్ద ప్రభుత్వ భూమిలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు అధికారులతో కలిసి ప్రయత్నం చేస్తున్నానని ఈ విషయంపై సంబంధిత మంత్రితోపాటు ముఖ్యమంత్రిని కూడా కలిసి నివేదికలు సమర్పించానని తెలిపారు. ఈ పారిశ్రామిక కారిడార్ లో పలు ప్రభుత్వ..ప్రైవేటు పరిశ్రమలు రావడానికి సిద్ధంగా ఉన్నాయని దీంతో ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అదేవిధంగా తుంగతుర్తిలో ఐటిఐ కాలేజ్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు తాను కృషి చేస్తున్నారని అన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు.

365 జాతీయ రహదారి పక్కన 17 ఎకరాలలో ప్రభుత్వ భూమి ఉందని అందులో 15 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మించేందుకు తాను స్థల పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటయ్యాయని దీంతో వచ్చే నెలలో 3500 ఇండ్లు నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఇవి అన్ని పేదలకు మాత్రమే దక్కుతాయన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన కోసం 25 వేల కోట్లు కేటాయించామని చెబుతున్న అందుకు తగ్గట్టు పనులు ఎక్కడా జరగలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూసి పునర్జీవనం కోసం అందులో ఉన్న మురికి నీటిని ప్రక్షాళన చేసి తీరుతామని అన్నారు. మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక బీఆర్ఎస్ నాయకులు ఇంకా తాము పదవిలో ఉన్నామనే భ్రమలో ఉండి విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.

ఈ నెల 27న మూసీ నది వద్ద లక్షలాది మందితో పునరుజీవన మహాసభ చేసి తీరుతామని అన్నారు. ఎవరైతే మూసి పరివాహక ప్రాంతాల్లో ఇల్లు కోల్పోయిన వారికి మెరుగైన ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. మూసి నది ప్రక్షాళనలో ఏ పేద కుటుంబాన్ని రోడ్డున పడవేసే ప్రసక్తి లేదని వారిని



అన్ని విధాల ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్ తహసిల్దార్ దయానందం, జిల్లా వయోవృద్ధుల వికలాంగుల సంక్షేమ అధికారి నరసింహారావు,సిడిపిఓ శ్రీజ.,ఉమ్మడి నల్లగొండ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, అంగన్వాడి సూపర్వైజర్ అనురాధ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శివ శంకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,దాయం ఝాన్సీ రెడ్డి, దాసరి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పక శంకర్, మిట్ట గడుపుల అనూక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి ఘన సన్మానం

తుంగతుర్తి, అక్టోబర్ 23( ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రుద్రు క్రాంతి కుమార్ ను పోలీస్ స్టేషన్లో మండల దళిత నాయకులు బుధవారం శాలువతో ఘనంగా




సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను, పోలేపాక రామచంద్రు, కలకోట్ల మల్లేష్, ఇరుగు సైదులు, బొంకురి నాగయ్య, మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాదిగ ఆత్మీయ సమ్మేళనం

ముఖ్యఅతిథిగా రానున్న పిడమర్తి రవి



చింతపల్లి అక్టోబర్ 23(ప్రజాజ్యోతి)

నేడు దేవరకొండ మండలకేంద్రంలోనీ ఎస్సీ కమిటీ హాల్లో మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాదిగ జేఏసీ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి శెట్టిపల్లి చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని చిరంజీవి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ తీర్పును ఇతర రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలోనే ముందుగా అమలు చేస్తామని చెప్పినటువంటి సీఎం రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటామని గుర్తు చేశారు. నేడు జరగబోయే మాదిగ జేఏసీ ఆత్మీయ సమ్మేళనానికి దేవరకొండ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల మాదిగ బిడ్డలు తరలిరావాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు 15శాతం రిజర్వేషన్లు ఉన్నాయని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక 20శాతానికి పెంచడం ఎంతో సంతోషకారమని అన్నారు. అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచి జనాభా లెక్కల ప్రకారం మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తామని అనటం ఆనందాకారమని ఆంధ్రప్రదేశ్ సీఎం మాదిరిగానే తెలంగాణ రాష్టంలో కూడా జిల్లాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేఏసీ మేలుకొలుపు యాత్రలో అన్ని జిల్లాలలోని సమావేశాలు నిర్వహించి మాదిగల సమ్మేళనాల పేరుతో ప్రతి నియోజకవర్గంలో మాదిగలను చైతన్య పరుస్తూ 12శాతం రిజర్వేషన్ల కొరకు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమము మధ్యాహ్నాం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో మాదిగ బిడ్డలు పాల్గొని మాదిగ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయలని చెట్టుపల్లి చిరంజీవి పిలుపునిచ్చారు.

## ప్రజా పాలన పేరుతో పోలీస్ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తాటికొండ సీతయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షులు



తుంగతుర్తి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)

రామన్నపేట వద్ద నిర్మాణం చేపడుతున్న అంభుజా సిమెంట్ ఫ్యాక్టరి పై ప్రజాబిప్రాయ సేకరణ కోసం వెళు న్న సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజాపాలన చేస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాపాలన, లేక పోలీస్ పాలన అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన మాపార్టీ నాయకులను బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాబిప్రాయానికి వ్యతిరేకంగా నిర్మించే అంభుజా సిమెంట్ ఫ్యాక్టరి నిర్మాణం నిలిపివేయాలని అన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన..

నాంపల్లి,అక్టోబర్,23(ప్రజా జ్యోతి): రామన్నపేటలో ఏర్పాటు చేయనున్న సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ అరెస్టులతో నిర్మాణం చేయలేరని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి




లింగయ్య అన్నారు. బుధవారం నాంపల్లి పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే తనను,అనుచరులను పోలీసులు చిట్యాల శివారులో అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించ అరెస్టును నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ముందు నకిరేకల్ బీఆర్ఎస్ నాయకులు బైఠాయించారు. వారికి సంఘీభావంగా నాంపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ తరలి వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ నక్క శేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, యస్సీ సెల్ బుషిపాక నగేష్, కర్నె యాదయ్య, బైరపాక ఎల్లయ్య, బుషిపాక ఏడుకొండలు, దుబ్బ జనార్ధన్ ఇంకా గంజి సంజీవ, గౌరు కిరణ్ పొనుగోటి గోపాల్ రావు తదితరులు పోలీస్ స్టేషన్ వద్ద చిరుమర్తి లింగయ్యను కలిశారు.

## కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

డిఎస్ఓ వెంకటేశ్వర్లు

కొనుగోలు సెంటర్లలో కొనుగోలు మొదలు పెట్టాలని సూచన

ప్రజా జ్యోతి ప్రతినిధి నల్లగొండ

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు



కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిఎస్ఓ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. బుధవారం డిఎం హరీష్ తో కలిసి జిల్లా కేంద్రంలోని అర్జాల బావి, అదేవిధంగా చర్ల పెల్లిలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 375 కేంద్రాలకు గాను 326 కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ధాన్యం కొనుగోలను చేపట్టినట్లు వివరించారు. సన్న ధాన్యం కొనుగోలు కు ప్రత్యేకంగా 80 కేంద్రాలను ఓపెన్ చేసినట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు 1400 మెట్రిక్ టన్నుల వరి వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. కొనుగోలు చేయని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంకిత భావం కష్టపడే తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు

వ్యాపారమనేది నమ్మకం, నాణ్యత, సమయం పై ఆధారపడి ఉంటుంది

రాణించేందుకు పోటీని ఎదుర్కోవాలి: కలెక్టర్ నారాయణరెడ్డి

టైలరింగ్, ఎంబ్రాయిడరీ లలో శిక్షణ పొందిన 88 మంది అభ్యర్థులకు ధ్రువపత్రాల అందజేత

ప్రజా జ్యోతి ప్రతినిధి నల్లగొండ

అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. బుధవారం




నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళ అభ్యర్థుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలని, అయితే ఏ రంగంలోనైనా పోటీ సాధారణమని, ప్రత్యేకించి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వ్యాపార రంగంలో స్థిరపడాలనుకుని శిక్షణ పొందిన మహిళ అభ్యర్థులు అంకితభావంతో, కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా వ్యాపారమనేది నమ్మకం, నాణ్యత, సమయం పై ఆధారపడి ఉంటుందని, వ్యాపార రంగంలో రాణించేందుకు పోటీ ని ఎదుర్కోవాలని, అలాగే నష్ట భయం ఉంటుందని, పెట్టుబడి పెట్టడం ఒకటే మార్గం కాదని, పెట్టుబడి తో పాటు, కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన అభ్యర్థులు లక్ష్యం పెద్దగా ఏర్పాటు చేసుకోవాలని, అలాగే వ్యాపారంలో వ్యాపారం ప్రారంభించిన వెంటనే ఎక్కువ లాభాలు రావాలని ఆశపడకుండా, దశలవారీగా అంచెలంచెలు గా పైకి ఎదగాలని, అవకాశాల కోసం వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన టైలరింగ్ ఎంబ్రాయిడరీ లలో శిక్షణ పొందిన 88 మంది మహిళ అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఈ. రఘుపతి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటివరకు సుమారు 5000 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల టైలరింగ్ ఎంబ్రాయిడరీ లో 88 మంది మహిళఅభ్యర్థులలు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ విడత శిక్షణలో భాగంగా పురుష అభ్యర్థులకు సీసీటీవీలో 13 రోజుల శిక్షణ , ఏసీ మరమ్మతులపై 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నల్గొండ శిక్షణ కేంద్రంలో సొంతంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి - సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రజాజ్యోతి ):

ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మిక సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక




సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లు, కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేసి ఈ కుబేర వ్యవస్థను రద్దు చేయాలని ఖజానా శాఖ ద్వారా బిల్లులను చెల్లించి పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని రెండో వేతన సంఘం సిఫారసుల నివేదికను తెప్పించుకొని అమలు చేయాలన్నారు. అందరికీ ఈహెచ్ఎస్ అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. జీవో 317 ను సమీక్షించి బాధితుల ఫిర్యాదుల అన్నింటిని పరిష్కరించాలన్నారు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనిస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు చల్లా చంద్రారెడ్డి, డివై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి పల్లా బిక్షం, కృష్ణయ్య, తక్కెల్లంపల్లి యేసు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలి



గరిడేపల్లి అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలని పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి జడ్పిహెచ్ఎస్,మోడల్ స్కూల్ పొనుగోడు జడ్పిహెచ్ఎస్ స్కూలలో మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి బొంత సైదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఓటర్ నమోదు మరియు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పిలుపునిచ్చారు గతంలో మెరుగైన పిఆర్సి ఉద్యోగుల పదవి విరమణ వయసు పెంపు పిఆర్టియు మూలంగానే సాధ్యమైందని, ప్రమోషన్ల బదిలీలు వేలాది సంఖ్యలో కల్పించిన ఘనత పిఆర్టియు లకే దక్కిందన్నారు. మోడల్ స్కూల్,కేజీబీవీ స్కూల్ లో బదిలీలలో శ్రీపాల్ రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ కందుకూరి శివశంకర్,రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులు గోదేశి దయాకర్,కట్కూరి మధుసూదన్ రెడ్డి,కందిమల్ల సైదులు గుణగంటి శ్రీనివాస్, హెచ్ఎం ఎం.సువర్ణ, నరసకుమారి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి కామల్ల పెంటయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు, మండల అసోసియేట్ అధ్యక్షులు మేకల సందీప్, మండల కార్యదర్శి శంకర్రావు, మండల మాజీ అధ్యక్షులు మైనం ప్రభాకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ వివిధ మండలాల అధ్యక్షులు అడిదల వెంకటరెడ్డి,జహీర్ ఖాన్,కందర బోయిన లింగారావ్,నాయకులు వీరస్వామి,సతీష్,నాగయ్య, కొనతం శైలజ,కందరబోయిన వీరస్వామి,రమేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

జాగృతి విద్యసంస్థల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి)

విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందిం చుకోవాలని జాగృతి విద్యా సంస్థల చైర్మన్ డా,బి,సూర్య నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం జీనియస్ పాఠశాలలో జరిగిన విద్యార్థుల ఇన్వెస్టేచర్ సెర్మని కార్యక్రమంలో






ముఖ్యఅతిథిగా పాల్గొని,పాఠశాల క్యాప్టెన్ వైస్ కెప్టెన్ మరియు గ్రూప్ కెప్టెన్ వైస్ కెప్టెన్ గా ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులకు బ్యాడ్జీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగితే వారు అనుకున్న లక్ష్యాలను అధిరోహించగ లుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత,ఏ ఓ,రవి,అకాడమిక్ ఇంచార్జి జయేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై కదం తొక్కిన విద్యార్థి లోకం

**విద్య రంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు**

**ఈనెల 27 లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇంద్ర పార్క్**

**వేలాది మందితో హైదరాబాదును దిగ్బంధిస్తాం**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్**


**రేవంత్ రెడ్డి సర్కార్ పై ఆగ్రహం**

ప్రజా జ్యోతి ప్రతినిధి నల్లగొండ

రాష్ట్రవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 6,500 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులకు కదం తొక్కారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ మాట్లాడుతూ ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ విద్యారం అభివృద్ధిని పూర్తిగా విస్మరించడం వలన వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్




ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదివే విద్యార్థుల పరిస్థితి కడు దయనీయంగా మారి ఉన్నత చదువులకు దూరం కావలసిన పరిస్థితి రాష్ట్ర విద్యార్థి లోకానికి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ విద్యార్థుల పట్ల, విద్య రంగా అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్కాలర్షిప్, ఫీజు మెంబర్స్ మెంట్, హాస్టల్ విద్యార్థుల మిస్ కాస్మోటిక్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని హెచ్చరించారు. విద్యారంగం పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని కోరారు. నిధులు ఇవ్వకుండా, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నెల 27లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బందిస్తామని అదేవిధంగా వరంగల్ ఉ




మ్మడి జిల్లాలో ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టడిస్తామని సంతోష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నాకు ముందు జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్, నాయక్,జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ,జిల్లా కార్యవర్గ సభ్యులు సురిగి వినయ్, ఇస్కిలా మహేందర్,చాపల విప్లవ్, జిల్లా సమితి సభ్యులు ఎర్ర వినయ్,వట్టెపు శివకుమార్, కాంపల్లి భాను,రూపవత్ విష్ణురామావత్ శ్రీకాంత్, ధనవత్ మనోజ్, లావుడి శ్రీధర్, బొమ్మకంటి శివప్రసాద్, బోగరి రవితేజ,అరుణ్,వీరేష్, శ్రీపాదం, దశరథ్, సిద్దు, మాధవి, అంజలి, అనూష, లక్ష్మి, ప్రియా, స్వాతి, రేష్మ, సోనియా, శ్రీజ తదితరులు వున్నారు.

## 29న నిజామాబాద్ కు బీసీ కమిషన్ బృందం రాక

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో,నిజామాబాద్,అక్టోబర్ 23:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు.

## దేగాం పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

* ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
* అన్ని పీ.హీచ్.సీలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, అక్టోబర్ 23 : ఆలూర్ మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ విభాగాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ల్యాబోరేటరీ లో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నిర్ధారణ కోసం స్థానికంగానే యంత్రాలను వినియోగిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అన్ని పీ.హెచ్.సీలలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని పీ.హెచ్.సీ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గది, ఓపి, ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వాక్సిన్లను భద్రపరిచిన గదిని తనిఖీ చేసి, అవసరమైన ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఫ్రిడ్జ్ లను వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. పాము కాటుకు గురైన వారికి వైద్య సేవలలో వినియోగించే యాంటీ వీనమ్ మెడిసిన్, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే ఆక్సిజన్ సిలిండర్లను ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. కాగా, దేగాం ఆరోగ్య కేంద్రానికి సుమారు ఐదెకరాల సువిశాల విస్తీర్ణం కలిగిన ఆవరణ పచ్చదనంతో కూడి ఉన్నప్పటికీ, ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల పరిసరాలను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టినప్పటికీ, అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## గంజాయి స్వాధీనం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** బోధన్ పట్టణ శివారులోని బైపాస్ రోడ్ వద్ద 2.50కిలోల గంజాయిని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బైపాస్ వైకుంఠధామం వద్ద ఇద్దరు అనుమానితులు షేక్ బాబర్మియా, గుర్రాల శంకర్ను తనిఖీ చేయగా.. వారివద్ద 2.50 కిలోగ్రాముల గంజాయి దొరికింది. దీంతో పాటు బైక్, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసి బోధన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్హెచ్ఓకు అప్పజెప్పినట్లు వారు పేర్కొన్నారు.

## లక్ష 25 వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** భీమ్ గల్ మండలం బడా భీమ్ గల్ గ్రామానికి చెందిన గంగామణి కి గుండె ఆపరేషన్ కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఎల్వోసీ అందజేశారు. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేరడంతో ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు రూ 1లక్ష 25 వేల రూపాయల ఎల్వోసి ని మంజూరు చేయించారు. ఎల్వోసీ ని వారి కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లో అందజేశారు. ఎల్వోసీ అందజేసిన ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు అన్నారు .

# ఆర్టీఐ కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు


**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :**సమాచారకు చట్టం పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో కొమరం భీమ్ జయంతి వేడుకలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించామని ఆర్టీఐ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టా నరేశ్ కుమార్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరం భీమ్ ఆశయ సాధనలో మేము సైతం అంటూ పోరాట యోధుని ఆదర్శప్రాయుడైన కొమరం భీమ్ జయంతి వారోత్సవాలను ఘనంగా నిజామాబాద్ జిల్లాలోని అమరవీరుల పార్కులో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కొమరం భీం ఆశయ సాధనలో స్ఫూర్తిని గుర్తు చేస్తూ జల్ జంగల్ జమీన్ పోరాట పటిమను స్మరిస్తూ ఆదివాసి హక్కుల కోసం అలుపెరగని యోధుడు కొమరం భీమ్ జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల కోసం జాల్ జంగల్ జమీన్ పోరాటం కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి అటవీక జాతుల్లో చైతన్యాన్ని రగిలించి ఉద్యమ స్ఫూర్తిని దశదిశల వ్యాప్తి చేసి ఆదివాసి గిరిజనుల పోరాటపటిమను చరిత్రను ఆటవిక ప్రపంచం నుండి ఆధునిక ప్రపంచం వరకు అన్ని రంగాలకు విస్తరించిన జల్ జంగల్ జమీన్ ప్రకృతి పర్యావరణ ప్రేమికుడిగా భూ పోరాట ఉద్యమాలకు ఆద్యుడుగా నిలిచారు ఆదివాసి గిరిజనుల అణిచివేతను అక్రమ కేసులను ఎదుర్కొంటూ ఎన్నో పోరాటాలను చేస్తూ ఇప్పటికీ ఆటవిక తెగలంటూ సామాజిక రాజకీయ ఆర్థిక విధానాలకు వెనుకవేస్తూ వెనుకబడిన ఆదివాసి గిరిజనులకు ఇకనైనా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కలిగించే విధంగా ప్రయత్నం చేయాలి ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసిన కొందరు నాయకులు పై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేశారు అట్రాసిటీ చట్టాన్ని నిరా కరుస్తూ బాధితులైన ఆదివాసులకు తక్షణ న్యాయ సహాయం కూడా అందడం లేదు ఆదివాసుల దౌర్జన్యాలు దాడులలో బలైన బాధితులకు ఆర్థిక ప్రోత్సాహం గానీ భూ పంపిణీ గానీ ఉద్యోగ ఉపాధి భద్రత గాని ఎటువంటి కార్యక్రమాలను అందించడం లేదు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన పరిష్కారంలో జాప్యం చేయడం ఇటువంటి చర్యలను తక్షణమే పరిష్కరించి న్యాయ సాయం అదే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసులకు పోడు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ పోడు గిరిజన భూములకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు ప్రతి గిరిజనుడికి అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని గతంలో మూడు ఎక్కడ భూమి ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం గద్దె దించి ప్రజా ప్రభుత్వానికి ప్రభుత్వానికి పట్టం కట్టిన ఆదివాసి గిరిజనులకు రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే పోడు భూముల పట్టాలను మంజూరు చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఆదివాసి గిరిజనులకు డబల్ బెడ్ రూములు, ఇల్లు మంజూ రు చేయాలని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమిటీ సమాచార హక్కు చట్టం పోరాట కమిటీ సభ్యులు, స్ఫూర్తి సేవ సొసైటీ సభ్యులు, అచ్చాన్న గారి రాజన్న, సయ్యద్ ఖదీరుద్దీన్, చైతన్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ, ఛైర్మెన్ కోఎడి నరసింహులు, కళ శ్రీనివాస్, శ్రీరామ్ గౌడ్, సిడుగు శేఖర్, కట్టా నరేశ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొని జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# పల్లెల్లో జోరుగా బెల్ట్ దందా



* పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ దుకాణాలు



**రాజంపేట, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల పరిధిలోని బసవన్నపల్లి, అర్గొండ, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, ఎల్లారెడ్డిపల్లి తాండ, గుండారం, సిద్దాపూర్ గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు జోరుగా పెరుగుతున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఈ బెల్ట్ దుకాణాలు పల్లె ప్రజలను మత్తులో ముంచేస్తున్నాయి. స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో ఈ దుకాణాలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు స్థానిక వ్యక్తులతో కలిసి కమిషన్ రూపంలో ఈ దందాను కొనసాగిస్తున్నారు. దసరా పండుగతో ఈ దుకాణాల సంఖ్య మరింత పెరిగి, ప్రతి గ్రామంలో మత్తు మందు విక్రయం సాధారణమైపోయింది. మద్యాన్ని కల్తీ చేయడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతోంది. గ్రామాల్లో మద్యం తాగి గొడవలు, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి.ఉదయం నుంచే బెల్ట్ షాపుల వద్దకు చేరే ప్రజలు మద్యానికి బానిసలుగా మారిపోతున్నారు. గ్రామాల్లో ప్రతి చోట కనీసం ఒకటి నుండి మూడు బెల్ట్ దుకాణాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే గ్రామస్తుల ఆరోగ్యం, ఆర్థిక స్థితి పూర్తిగా క్షీణిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని, ఈ బెల్ట్ దుకాణాలపై చర్యలు తీసుకుని, గ్రామాల్లో మద్యం విక్రయాలను ఆపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిస్తున్నారు.

## మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్య వినియోగంపై అవగాహన కార్యక్రమం



**రాజంపేట, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలో ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) ఆధ్వర్యంలో జరిగిన మహిళా సమాఖ్య సమావేశంలో మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్య వినియోగం, సైబర్ నేరాలు మరియు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు సొలంకి రవళి మాట్లాడుతూ, "మాదక ద్రవ్యాల వినియోగం పట్టణాల నుండి గ్రామాలకు వ్యాపించడం వల్ల విద్యార్థులు, యువత, కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ వ్యసనాల ప్రభావం కుటుంబాల భవిష్యత్తుపై తీవ్రంగా పడుతోంది" అని ఆందోళన వ్యక్తం చేశారు.సైబర్ నేరాలపై అవగాహన పెంచుతూ, అనుమానాస్పద లింకులు లేదా ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాల బారిన పడినట్లయితే, వెంటనే 1930కి కాల్ చేయడం లేదా www.ncrp.gov.in ద్వారా పిర్యాదు చేయడం ద్వారా డబ్బులు తిరిగి పొందే అవకాశముంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, ఎపీఎం సాయిలు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీవాణి, ఐ.ఎస్.ఆర్.డి ప్రతినిధులు కొప్పుల రవి, సంజీవ్, విఠల్ రావు, గ్రామ సంఘాల అధ్యక్షులు మరియు సి.సిలు పాల్గొన్నారు.

## పిట్టల గైనులో ప్రమాదకర స్థితి: గ్రామస్తుల భయాందోళన



**రాజంపేట, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని పిట్టల గైనులో పైనుండి ఒక భాగం కూలిపోయే ఘటన మునుపటి తలాచుల కాలం నుంచి గ్రామస్తులను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. ప్రస్తుతం, గైనులో ఇంకా కొన్ని దూలాలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ క్రమంలో, ఆ ప్రాంతం కిందుగా ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రజల క్షేమం దృష్టిలో ఉంచుకుని, ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తుల భద్రతను కాపాడాలనే ఉద్దేశంతో స్థానిక ప్రాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు విశేషాలు తెలుస్తున్నాయి.

## 29న నిజామాబాద్‌కు బీసీ కమిషన్ బృందం రాక...

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వెల్లడి....**



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 23( ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీ.సీ. కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోనీ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ సంక్షేమ శాఖ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. ఆసక్తి గల వారు వారి అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా కమీషన్ కు సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్, సి.పి.ఒ. రాజారాం పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు వంద శాతం వసులు చేయాలి

**-డిఎల్పీవో సురేందర్**

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆయా గ్రామపంచాయితీలలో ఇంటి పన్నులు వంద శాతం వాసులు చేయాలనీ డివిజన్ పంచాయితీ అధికారి సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోని త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామపంచాయతీలల్లో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతి గ్రామంలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలనీ పన్నుల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించి వందశాతం పన్నులు వసూలు చేయడమే లక్ష్యంగా ప్రణాళిక అమలు చేసుకోవాలన్నారు. గ్రామా పంచాయితీలలో పారిశుద్యం లోపం లేకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తనిఖీ నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**ప్రజాజ్యోతి జక్రాన్ పల్లి, :** జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ ను జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, వంట గదిని, వంట సామగ్రిని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్ ఏ-1 పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించారు.

## మూడు రోజులు మాధవ నగర్ రైల్వే గేటు మూసివేత



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :** నగరశివారులోని మాధవనగర్ రైల్వే గేటును మూడు రోజుల పాటు మూసివేయనున్నారు. ఈ నెల 24వ తేదీ రాత్రి 12 గంటల నుంచి 27వ తేదీ రాత్రి 11 గంటల వరకు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. మరమ్మతుల కారణంగా గేటును మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లాలని సూచించారు.

## మండల మహిళా సమైక్య సమావేశం విజయవంతంగా ముగింపు



**రాజంపేట, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల మహిళా సమైక్య సమావేశం రైతు వేదికలో విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో మహిళా సంఘాల బలోపేతంపై డిపిఎం ఐబి సుధాకర్ సవివరమైన వివరణ ఇచ్చారు. గ్రామ సంఘాల అధ్యక్షులకు పుస్తకాల నిర్వహణ, హోల్డింగ్ పూర్తిచేయడంపై వివరమైన మార్గదర్శకాలు అందించారు.ఇప్పటి వరకు 155 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14.55 కోట్ల రుణాలు అందించినట్లు ఆయన వివరించారు. శ్రీనిధి ఆర్ఎం కిరణ్ సార్ గేదెలను ఇతర రాష్ట్రాల నుండి తీసుకురావాలని సూచించారు, అలాగే రికవరీలను సత్వరంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హత గల గ్రామ సంఘాలు రుణాలు తీసుకోవడం ద్వారా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ, గ్రామ సంఘం ఈసీ సభ్యులు, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, సాయిలు, రమేష్, బాగయ్య, స్వామి మరియు వీవోఏలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి

**రాజంపేట అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ప్రభు కిరణ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన రక్త పరీక్షల గది, ఫార్మాసీని పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి డా. హరీష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, మండల కేంద్రంలోని సబ్ సెంటర్ ను కూడా సందర్శించి, అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో ఆరోగ్య పర్యవేక్షకులు మంజూర్ మరియు చాంద్ బీలు ఆయన వెంట ఉన్నారు.



# మోరీల నిండా కంపు కంపు

- ఇబ్బందులు పడుతున్న స్థానికులు, భక్తులు
- కొండపోచమ్మ వద్ద పారిశుద్ధ్య లోపం
- పట్టించుకోని సంబంధిత అధికారులు



**జగదేవపూర్, అక్టోబర్23(ప్రజాజ్యోతి)** కొండపోచమ్మ ఆలయం వద్ద పారిశుద్ధ్య లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మురికి కాలువలు అధ్వానంగా తయారు అయ్యాయి. మురుగు నీరు నిండి దుర్వాసన వెదజల్లుతుంది. ఇటు స్థానికులు అటు భక్తులు మురుగు వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల నూతనంగా మురికి కాల్వలు నిర్మించిన మళ్లీ పాత సమస్యనే పునార్వృత్తం అవుతుందని సంబంధిత అధికారులు మాత్రం తమకే పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

జగదేవపూర్ మండలంలోని శ్రీ కొండపోచమ్మ ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయంగా పేరుగాంచింది. ప్రతినిత్యం భక్తులు వందలాది సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. సంక్రాంతి పండుగ నుండి ఉగాది వరకు మూడు నెలల పాటు అమ్మవారి జాతర ఉత్సవాలు బ్రహ్మాండంగా కొనసాగుతాయి. ప్రతి ఆదివారం వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. కాగా అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్టు అమ్మవారి ఆలయం వద్ద పారిశుద్ధ సమస్య భక్తులను వెంటాడుతుంది. నిండిన మోరీల కంపు దుర్వాసన భక్తులకు నిలకడ లేకుండా చేస్తుంది. గత ప్రభుత్వంలో రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నూతనంగా మురికి కాల్వలు నిర్మించారు. అయినప్పటికీ రోడ్ల గుండా పాత మురికి కాలువలు నిండి కంపుకొట్టడంతో నీటి సరఫరా లేకపోవడంతో పారిశుద్ధ్య లోపం సమస్య ఏర్పడింది. పలుసార్లు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో ఈజీఎస్ ద్వారా రూ. 10 లక్షల నిధులు మంజూరు కాగా నూతనంగా మురికి కాల్వల నిర్మాణం చేపట్టారు. కాగా నూతన మురికి కాల్వల నిర్మాణాలు చేపట్టినప్పటికీ మళ్లీ పాత సమస్యని ఎదురవుతుంది. మురికి కాలువలు నుండి నీరు రోడ్డుకి ఇరవైపులా ఉన్న మురికాలువలోకి వెళ్లకుండా మొరిల్లలోని నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుంది. అంతేకాకుండా మురుగు కాల్వల నిండా చెత్తాచెదరం నిండి కంపు వాసన వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లల్లో నుండి వచ్చిన నీరు మోరీల్లోనే నిండి ఎటు పోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇదే సమస్యను పలుసార్లు సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. రోడ్డు ఇరువైపులా నిర్మించిన మురికి కాలువలు పై ఎత్తులో ఉండడంతో కాలనీ నుంచి వచ్చే మురికి కాలువలు పల్లవి ప్రాంతంలో ఉండడంతో సమస్య ఏర్పడుతుందని చెప్తున్నారు. అలాగే ప్రతి ఆదివారం భక్తులు వందల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అక్కడే వనభోజనాలు చేస్తున్నారు. అయినప్పటికీ చెత్త చెదారం ఉండడం వల్ల దానికి పట్టించుకునే వారే కరువయ్యారని దీంతో ఖాళీ స్థలాల్లో మొత్తం ప్లాస్టిక్ గ్లాసులు ఇస్తారాకులతో దర్శనమిస్తుందని వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మురికి కాల్వల సమస్య తక్షణమే పరిష్కరించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



**మర్కూక్ అక్టోబర్23(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన కొంచెల మల్లగౌడ్ 41500 రూపాయల చెక్కును వారి కొడుకు రాజుకు అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సీనియర్ నాయకులు సిలివేరి కిష్టాగౌడ్,తాడూరి స్వామి గౌడ్,మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



**తొగుట అక్టోబర్23 (ప్రజా జ్యోతి):** మండలంలో లింగాపూర్ గ్రామా నికి చెందిన యువతి అదృశ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిలువేరు వెంకటలక్ష్మీ, శ్రీనివాస్ దంపతులకు ము గ్గురు పిల్లలు. చిన్న కూతురు శ్రావణి (19) ఈ నెల 22 నుండి కనిపిం చే లేదని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసున్నామని ఎస్ఐ తెలిపారు.

## 27 న సిద్దిపేటలో జి ఎన్ సాయిబాబా సంస్మరణ సభ



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** ఈ నెల 27 ఆదివారం రోజున సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఇటీవల మృతి చెందిన ప్రొఫెసర్, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన నాయకుడు జి ఎన్ సాయిబాబా సంస్మరణ సభ జరుగుతుందని సాయిబాబా సంస్మరణ సభ నిర్వహణ కమిటీ తెలిపింది. సభ ఆహ్వాన పత్రాన్ని సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహణ కమిటీ సభ్యులు టీజీ సిఎల్ సి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్, రాగుల భూపతి, టిపిఎఫ్ జిల్లా కన్వీనర్ జీ.సత్తయ్య, రచయిత సామాజిక ఉద్యమ కారుడు దారం మల్లా రెడ్డి, టిపిటిఎఫ్ నాయకుడు తిరుపతి రెడ్డి, టీయూడబ్లూజే (ఇజేయు) జిల్లా అధ్యక్షులు కె. రంగాచారి, మంజీరా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, ఉపాధ్యక్షుడు అలాజ్ పూర్ శ్రీనివాస్, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల బాలయ్య, కవి వి. సంతోష్, అడ్వకేట్ కర్రల రవి బాబు, తిప్పర వేణి రాజు, మోకు నర్సింలు లు విడుదల చేశారు.. ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ లో సంస్మరణ సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. సభలో వివిధ ప్రజా సంఘాల, రచయితల సంఘాల, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఆదివాసీ హక్కుల కోసం, పౌర ప్రజా స్వామిక హక్కుల కోసం, దోపిడీ లేని సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సాయిబాబా ను స్మరించుకునే క్రమం లో ఈ సభను ఏర్పాటు చేసినట్టు సభ్యులు తెలిపారు. సంస్మరణ సభకు సాయిబాబా అభిమానులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్య లో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## హిందూ దేవాలయాలపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

- హిందూ దేవాలయ పరిరక్షణ కోసం కమిటీ వేయాలి
- బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్

**నారాయణఖేడ్, అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వానికి హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నారాయణఖేల్ పట్టణంలో సంపూర్ణంగా బందు నిర్వహించారు, మంగల్ పేట దుర్గ భవాని మందిరం నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీతో నిరసన తెలిపారు. ఈ బందులో ప్రతి ఒక్కరు వ్యాపారులు సంపూర్ణంగా బంద్ సహకరించారు. అనంతరం హిందూ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏదో ఒక చోట హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి ఇట్టి విషయంపై ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇటువంటి దాడులు పునవర్ధన్ కాకుండా ప్రభుత్వం చేపట్టాలని తెలియజేశారు. ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ప్రభుత్వం పూనుకోక తప్పదని హెచ్చరించారు. అలాగే హిందూ దేవాలయాలపై దాడులు జరగకుండా కమిటీ వేసి నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా రాష్ట్ర నాయకులు సాయిరాం, నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్దళ్ కార్యకర్తలు, ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున బందులు పాల్గొన్నారు.



## 11కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం


- రామ నామమే శాశ్వతం: అధ్యక్షులు రామకోటి రామరాజు
- శ్రీరామ అన్న సమస్త శుభాలు కలిగే రామ నామాన్ని లిఖిం చండి



**రాయపోల్ అక్టోబర్ 203 ప్రజా జ్యోతి** శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద బుధవారం నాడు భక్తులు లిఖించిన 11కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతిరోజు రామనామాన్ని లిఖించడానికి కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు.సంసార సాగరంలో మునిగి తేలుతూఅనుకోకుండా కష్టాల తుపాను రేగి మునిగిపోతున్న జీవిత నౌకను లేవనెత్తి ఆదుకొని గట్టుకు చేర్చే ఏకైక సులభసాధనము శ్రీరామనామం ఒకటే అన్నారు. రామ నామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది.అద్దాల మందిరాన్ని సందర్శించి రామకోటి పుస్తకాన్ని ఉచితంగా పొందాలన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తా

జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు కోసం త్వరలో ముఖ్యమంత్రిని కలిసి డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి తెలిపారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో జనగామ డిసిసి అధ్యక్షులు ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత భౌగోళిక, రాజకీయ, సామాజిక ఆర్థిక పరిస్థితులపై తమరికి ఎంతో స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నారని, 2009లో నియోజకవర్గాల పునర్విభజన మొదలుకొని 2016 లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నూతన జిల్లాల ఏర్పాటులో చేర్యాల ప్రాంతంలోని నాలుగు మండలాలను సిద్దిపేట జిల్లాలో కలిపి డివిజన్ పరంగా రెండు మండలాలను హుస్నాబాద్, రెండు మండలాలను సిద్దిపేట కు, అసెంబ్లీ నియోజకవర్గం జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా సిద్దిపేటకు ప్రాంతాలకు ఇష్ట రాజ్యాంగ వారి రాజకీయ స్వలాభం కోసం విడదీశారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు కోసం పనులకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రాంతం ఉనికి అస్తిత్వం, భౌగోళిక, స్థితి అత్యంత ప్రమాద స్థాయిలో పడిపోయిన విషయం తెలిసిందేనన్నారు. చేర్యాల ప్రాంతానికి రాజకీయ భౌగోళిక పరిస్థితులు, పూర్వం వైభవం తీసుకు రావడం కోసం చేర్యాల ప్రాంతానికి చెందిన అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు విద్యార్థి, యువజన, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు ఏకమై సంఘటితమై ఐక్య కార్యాచరణ జేఏసీగా ఏర్పడి దాదాపు 8 సంవత్సరాల పాటు వినతులు, ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు ఎన్నో ఉద్యమాలు చేపట్టినా గాని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షలపై నీళ్లు చల్లడంతో పాటు అనేకమంది ఉద్యమకారులపై కేసులు పెట్టించడం జరిగిందని గుర్తు చేశారు. చేర్యాల ప్రాంత బిడ్డగా చేర్యాల ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను తమరు నెరవేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తూ ప్రభుత్వాన్ని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఒప్పించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటన చేయించాలని పేర్కొన్నారు. దీనిపై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతంలో పుట్టిన బిడ్డగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం నాడు ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ లో ఉండి నాటి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రప్పించి చేర్యాలలో పెద్ద ఎత్తున ధర్నా చేశామన్నారు. చేర్యాల పూర్వం వైభవం కోసం జేఏసీ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాలకు ఊపిరి పోసిన గడ్డ చేర్యాల ఈ ప్రాంతానికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు వారి స్వార్థం కోసం వాడుకొని మోసం చేశారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలను సిద్దిపేట జిల్లాలో కలిపి అశాస్త్రీయంగా ఈ ప్రాంతాన్ని ముక్కలుగా విభజించి బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతానికి ద్రోహం చేసిందని మండిపడ్డారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా చేర్యాల ప్రాంతానికి జరిగిన నష్టాన్ని పూడ్చడం కోసం రెవెన్యూ డివిజన్ గా, నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంగా త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, తోకల ఉమారాణి, అందే అశోక్, అందే బీరన్న, మల్లిగారి యాదగిరి, ఒగ్గు రాజు, చంద శ్రీకాంత్, కొమ్ము రవి, మహాదేవుని శ్రీనివాస్, మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేందర్, ఈరి భూమయ్య, అందె నాని బాబు, పుర్మ సంజీవరెడ్డి, మన్నే సత్య వర్ధన్, కాశెట్టి ఉపేందర్, ఎండి. జహురుద్దీన్, వంగపల్లి శ్రీనివాస్, ముత్యం అంజయ్య, పర్వతం చంద్రయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బండి శ్రీనివాస్, నంగి కనకయ్య, బండారి సిద్దులు, కే. రాజన్న, తిరుపతన్న, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి




**చేర్యాల ప్రజాజ్యోతి:** పాత దొమ్మట కొత్త దొమ్మాట గ్రామాల మధ్యన మూడు కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ఈ రెండు గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున పాత దొమ్మాట సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ గుజ్జుక కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. . ఈ మహాసభ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పాత, కొత్త దొమ్మాటల మధ్యన మట్టి రోడ్డు ఉండడం వల్ల వర్షాలకు పూర్తిగా గుంతలమయమై వాహనాలు నడిచే పరిస్థితి లేదని చిన్న వర్షానికి బురదమయం అయిపోతున్న ఈ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టి దీనిని బీటీ రోడ్డుగా మార్చాలని ఇందుకు సరిపడా నిధులను కేటాయించాలని, ఈ బీటీ రోడ్డు మంజూరి చేయించే దానిలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లు ఒకరి కంటే ఒకరు పట్టుదల వహించి ఈ రోడ్డుకు నిధులు మంజూరి చేయించి పనులు ప్రారంభించాలని, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే ఈ రోడ్డు ను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఈ రోడ్డు పూర్తి అయ్యేంతవరకు సిపిఎం పార్టీ ఇరు గ్రామాల ప్రజలను కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం నిర్వహించే పోరాటాలకు పెద్ద ఎత్తున కొత్తదొమాట, పాత దొ మాట గ్రామాల ప్రజలంతా అభివృద్ధి విషయంలో ఒక్కటై సిపిఎం పోరాటాలకు మద్దతు ఇవ్వాలని పెద్ద ఎత్తున ప్రజలు పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. నేడు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సిపిఎం కార్యకర్తలు వెలికి తీసి సమస్యల సాధన కోసం కృషి చేయాలని ఎందుకు చేర్యాల మండల పార్టీ పూర్తిస్థాయిలో సహకరిస్తూ ముందుంటామని తెలియజేయడం జరిగింది. నేడు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ అమలు కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, రైతులకు పెట్టుబడి భరోసా డబ్బులు ఎకరాకు 15 వేల చొప్పున ఇస్తానని ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల ఏ రైతును కదిలించిన సమస్యలతో కూడిన ఇబ్బందులను వెళ్ళగకుతున్నారని రైతుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ త్వరితగతిన ఒక్కొక్కటిగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టే విధంగా రైతులు ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సమరశీల పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం పాతదొమ్మాట గ్రామ పార్టీ శాఖ నూతన కార్యదర్శిగా వంకాయల కనకయ్యను తిరిగి ఎన్నుకోవడం జరిగింది. పార్టీ గ్రామ సోషల్ మీడియా బాధ్యునిగా గాలిపల్లి వెంకట్రాంరెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, వంకాయల మైపాల్, రామగుల్ల శంకర్, డప్పు నరసింహులు, లింగాల నరసయ్య, ఒగ్గు నర్సింలు లకుడమైన తిరుపతి, లింగాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాయలపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కుమ్మరి రాములు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 23:** మండల పరిధి రాయలపూర్ గ్రామంలో కాంగ్రెస్ నూతన కమిటీ ని బుధవారం కాంగ్రెస్ పార్టీ పెద్దలు పెంటా రెడ్డి చంద్రారెడ్డి శంకర్ గౌడ్ బిసి సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి రాములు, ఉపాధ్యక్షులు మాదాస్ పోచ గౌడ్ ,యూత్ అధ్యక్షులు బ్యాగరి సురేష్ ,ఉపాధ్యక్షులు కొంగరి శ్రీశైలం ,సోషల్ మీడియా మాదాస్ నవీన్ గౌడ్, క్యాషియర్ గా చంద్రారెడ్డి, పార్టీ సభ్యులుగా పెంటారెడ్డి, వడ్ల రాజు ,కుమార్ గౌడ్, కుమ్మరి సుధాకర్ ,కుమ్మరి రవి, మాదాస్ ప్రవీణ్ గౌడ్, మదా సందీప్ గౌడ్ ,బ్యాగరి నవీన్ గాజుల ప్రవీణ్ ,పి రాజు ,చింత నాగరాజు ,కమ్మరి శీను లు గా నియమితులయ్యారు. సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ పార్టీ మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేరవేసి మ వంతు సహాయ సహకారాలు పార్టీకి అందిస్తామని అన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న లింగాపూర్ గ్రామం
- తల్లిదండ్రులను గౌరవించి ప్రేమించండి.. దైవ కృపకు పాత్రులు కండి..
- ప్రేమైక్య సమాజ నిర్మాణం మానవులకే సాధ్యం
- శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతులు మాదవానంద సరస్వతి స్వామి



**తొగుట, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):** తల్లిదండ్రులను గౌరవించి, ప్రేమిస్తే భగవంతుడు దీవించి ఆయురారోగ్యాలు, సిరిసంపదలను సమకూరుస్తాడని శ్రీగురు మదనానంద సరస్వతీ పీఠాదీశ్వరులు మాధవానంద సరస్వతీ స్వామి పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో జరిగిన నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఆయన బుధవారం పాల్గొన్నారు. అంతకు ముందు మాధవానంద సరస్వతీ స్వామి చేతుల మీదుగా వేద పండితులతో కలిసి ఉదయం 7:30 లకు ఆవాహిత దేవత పూజ, గర్త సంస్కారం, 11:37 లకు పునర్వసు నక్షత్రయుక్త సుముహూర్తములో యంత్ర ప్రతిష్టతో పాటు నల్ల పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రాణ ప్రతిష్ట, బలి, పూర్ణాహుతి, కలశోద్వాసన, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి స్వామి వారు మాట్లాడుతూ ప్రతి ఒకరు ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామ దేవతల ప్రతిష్ఠ ఎంతో భక్తితో కూడుకున్నాయని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నఎంపీ రఘునందన్ రావు



**తొగుట అక్టోబర్2( ప్రజాజ్యోతి):** మండలం లింగాపూర్ గ్రామంలో జరిగిన శ్రీనల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు .అమ్మవారి ఆశీస్సులతో తోగుట మండల ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం జిల్లా ప్రధాన కార్యదర్శి విభిషన్ రెడ్డి గారు మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి కంకణాల నర్సింలు మండల ఉపాధ్యక్షులు స్వామిరెడ్డి చంద్రశేఖర్ గౌడ్ కడారి నరేంద్ర శ్రీకాంత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి బొడ్డు నర్సింలు బెజుగమ ఆంజనేయులు అత్మకూరి శ్రీకాంత్ బాల్ రాజు యాదవ్ రాజిరెడ్డి మన్నె శ్రీను తదితరలు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ వ్యక్తి మృతి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 23** రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కంచన్ పల్లి గ్రామంలో బుధవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కంచన్ పల్లి గ్రామానికి చెందిన దుంపల బాలకృష్ణ 21 అతని స్నేహితుడైన జంగాల భూమయ్యతో కలసి మానేపల్లికి పనిమిత్తం ఉదయం బయలుదేరాడు కంచనపల్లి శివారు బట్టమ్మ గుడి సమీపాన మానేపల్లి నుండి వస్తున్న బైకు బాలకృష్ణ కూర్చున్న బైకును అతివేగంతో ఢీ కొట్టింది ఈ ఘటనలో బాలకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సలహా మేరకు నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ తరలించగా డాక్టర్లు పరిశీలించి దుంపల బాలకృష్ణ మృతి చెందాడని తెలిపారు మృతుడు బాలకృష్ణ తల్లి దుంపల నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తాండూర్ అక్టోబర్23 ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నాగారం వెంకట్ నర్సింలు ( బుడ్డన్న )అనే వ్యక్తి అనారోగ్యంతో



మృతిచెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూర్ మండల బీసి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి అంత్యక్రియల కోసం తన వంతుగా రూ 5వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని ఓ దార్చడమే కాకుండా ఆర్థిక సహాయం చేయడంతోనే ఆ కుటుంబానికి ఓదార్పు లభిస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ నాయకులు, ఆర్ సీ గౌడ్ యువసేన సభ్యులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి తృతీయ వార్షికోత్సవం

-పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

పరిగి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి తృతీయ వార్షికోత్సవ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్ ఎదిరే కృష్ణ స్వామివారిని



దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సిద్ధాంతి పార్థసారధి విశిష్ట, అర్చకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న సోలార్ యాజమాన్యం

-పొలాలకు దారి నిర్మించే వరకు పోరాడుతాం
-జినుగూర్తి రైతుల ఆందోళన
-మద్దతుగా నిలిచిన ఎమ్మార్పీఎస్

తాండూర్ అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:- తాండూర్ మండలం జినుగూర్తి గ్రామ పరిధిలోని సోలార్ విద్యుత్ ప్లాంట్ యాజమాన్యం రైతుల పొలాలకు వెళ్లే దారి నిర్మిస్తామని మాట



ఇచ్చి తప్పారని రైతులు ఆందోళన చేపట్టారు . రైతులకు మద్దతుగా నిలిచిన ఎమ్మార్పీఎస్ రైతుల పొలాలకు వెళ్లే దారి నిర్మించే వరకు రైతులకు అండగా నిలుస్తామని చెప్పారు. గ్రామంలోని ఊరడమ్మ దేవాలయం నుంచి శ్రీరాములవారి ప్రాజెక్టు వరకు దారి నిర్మించాలని రైతుల తరపున ఎమ్మార్పీఎస్ నాయకుడు నర్సింలు డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పొలాలకు వెళ్లే దారి వేయిస్తామని సోలార్ ప్లాంట్ యాజమాన్యం అప్పట్లో మాట ఇవ్వడం జరిగిందని చెప్పారు. సోలార్ ప్లాంట్ నిర్వాహకుడు పవన్ కుమార్ మాట ఇచ్చి తప్పడం సరికాదన్నారు. సోలార్ ప్లాంట్ నుంచి వచ్చే నీటి ప్రవాహంతో రైతులు పంటల సాగు చేయడం కూడ కష్టంగా మారిందన్నారు. ఒక్కో రైతుకు రూ 20 వేల చొప్పున సోలార్ ప్లాంట్ యాజమాన్యమే పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు ఆంజనేయులు, గ్రామ పెద్దలు శామప్ప, రైతులు రవి,విజయ్ కుమార్,వెంకటయ్య ఉద్దుదిన్, మొగలప్ప,గోపాల్, ఎల్లయ్య, నర్సింలు,గౌసుద్దీన్, కృష్ణ, వి రాములు,పట్లోళ్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మారుతి కిరణ్ బూనేటి

పరిగి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణంలోని సాధన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని బుధవారం రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, పరిగి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి





ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యం మారుతి కిరణ్ బూనేటి కు పూలమాల, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ జాజుల అనిల్, రామ్ రెడ్డి, రాజు, బిజెపి పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పరిగి మండల బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి అంజనేయులు, బిజేవైయం పరిగి పట్టణ అధ్యక్షులు సాయి కిరణ్, పరిగి టౌన్ బిజెపి కోశాధికారి జైశ్రీరామ్, బిజెపి నాయకులు రవికుమార్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మాణంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ అక్టోబర్ 23 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో బుధవారం రోజు బస్ షెల్టర్ నిర్మాణంకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బస్ షెల్టర్ నిర్మాణానికి డి ఎం ఎఫ్ టి మూడు లక్షల నిధుల తో బస్ షెల్టర్ కి శంకుస్థాపన చేయడం ఇంకా నిధులు కావలసి వస్తే మరిన్ని నిధులతో షెల్టర్ నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు, మైల్వార్ గ్రామంలో సిసి రోడ్లు సైడ్ డెన్స్ కు నిధులు మంజూరు చేయడం జరిగింది. పొలాలకు వెళ్లడానికి బీటీ రోడ్డు గురించి గ్రామస్తులు అడగడం జరిగింది దానికి కావలసిన నిధులు మంజూరు చేస్తానని పనులు ప్రారంభించుకోవచ్చని చెప్పడం జరిగింది, గ్రామంలో అభివృద్ధి గురించి ఇంకేమైనా నిధులు కావాలంటే మంజూరు చేస్తానని అన్నారు. అక్కలమ్మ చెరువుకు కూడా మరమ్మతులు చేసుకోవడానికి నిధులు ఇస్తా మరమ్మతులు చేసుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రోహిత్ మహారాజ్ ఎంపీడీవో విజయ్ కుమార్, తాసిల్దార్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్,




వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, ఖాలీద్, శంకర్ రెడ్డి బుచ్చిరెడ్డి పవన్ ఠాకూర్, నరేందర్ మునీర్ నరేష్ చౌహన్ శ్రీనివాస్ రెడ్డి శ్రావణ్ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళల తక్షణ సహాయం కోసమే షీ టీమ్

-ఆత్మరక్షణ కోసం టీ సేఫ్ యాప్ తప్పనిసరి
-సైబర్ నేరగాలతో మోసపోతే 1930 గుర్తుంచుకోండి
-తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి

తాండూరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి :-
మహిళలు , విద్యార్థుల తక్షణ సహాయం కోసమే పోలీస్ శాఖ ద్వారా షీ టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు . గురువారం రోజు తాండూరు పట్టణ శివారులో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్సీయల్ పాఠశాల , కళాశాల విద్యార్థుల కు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరైన తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ బాలికలు, మహిళల ఆపదలో ఉన్న సమయంలో తక్షణ సహాయం కోసమే పోలీస్ శాఖ ద్వారా షీ టీమ్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పాఠశాలతో పాటు ప్రయాణ సౌకర్యాలలో ఎక్కడైన ఆకతాయిలు భయాందోళనలకు గురిచేసిన, వేధించినా, ఇబ్బందికరంగా ప్రవర్తించిన షీ టీమ్ సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇచ్చి అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాలతో ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటించి క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. చేతిలో మొబైల్ ఫోన్ ఉంది కదా అంటూ ఆన్ లైన్ మల్టీ లేవెల్ మార్కెటింగ్ పేరుతో రోజురోజుకు సైబర్ మోసాలు చేసేందుకు లింకులు పంపి మోసగించడం జరుగుతుందని డీఎస్పీ




సూచించారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాలతో ప్రజలను బూరడీ కొట్టించి బ్యాంకులో దాచుకున్న సొమ్ము మాయమవుతుందన్నారు. ఇటువంటి ప్రచారాల పట్ల ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా, ఉండాలన్నారు. ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని సూచించారు. సైబర్ మోసగాళ్లు విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో నమ్మిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇంచార్జి శేఖర్, కళాబృందం ఇన్చార్జి అశోక్, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్సుల సంఖ్యను పెంచాలి

- ప్రతి గ్రామాలకు బస్సులు నడపాలి
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్
- బస్సుల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రోడ్డు ఎక్కిన విద్యార్థులు

చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):
బస్సుల సంఖ్యను పెంచి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని చేవెళ్ల డివిజన్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్సుల సంఖ్యను పెంచాలని చేవెళ్ల బస్ స్టేషన్ ఎదురుగా పెద్ద ఎత్తున రాస్తోరొక నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలల పాఠశాలల సమయానికి అనుకూలంగా ఆర్టీసీ అధికారులు బస్సుల సంఖ్యను పెంచి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మండల పరిధిలో చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలకు కళాశాలకు రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు సాయంత్రం బస్టాండ్ విద్యార్థులతో ప్రజలతో నిండిపోతుందని బస్సులు తక్కువగా ఉండడం వలన బస్సులో చాలామంది విద్యార్థులు వేలాడుతూ ప్రయాణాలు చేస్తున్నారని విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బేగరి రాజు, గణేష్ చరణ్ గౌడ్, సమీర్, చందు, నవీన్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు

పరిగి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):
పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం పరిగి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ముకుంద అశోక్





కుమార్ కి పూలమాలలు శాలువులతో సన్మానించారు. కేక్ కట్ చేసిన అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ అరవింద్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎ సురేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, రవికుమార్ అశోక్ వర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆసిఫ్, బలాల, నితిన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లహాస్పిటల్ ప్రారంభోత్సవం పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణంలో బహార్ పేట్ చౌరస్తాలో సాధన మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పూజా





కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ, మాజీ ఎంపిటిసి వెంకటరామిరెడ్డి తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయల ఆర్థిక సాయం

(ప్రజా జ్యోతి అక్టోబర్23/ తలకొండపల్లి)
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోత్ చందు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే చందు



ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చందు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి చందు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్,మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్,బీమాన్ నాయక్, నాయకులు గోపియ్య, కిషన్ నాయక్ మోతిలాల్ సక్రు పాండు నాయక్ శంకర్ నాయక్ రాజు హరియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే

శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టు నాయకులు

టీ ఎస్ యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు

శేరిలింగంపల్లి,అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యూజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల





పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు,అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు.

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతిష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి, సత్యం, ఆనంద్ గౌడ్,శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్,ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.

## గంగులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:





కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ను పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు.గంగుల మాతృమూర్తి లక్ష్మీ నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం కరీంనగర్ లోని గంగుల నివాసంలో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మీ నర్సమ్మ పార్థివ దేహం పై పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

## విధి నిర్వహణలో నైతికవిలువలు కీలకం

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఐసిఎఐ కరీంనగర్ విభాగం వారి




ఆధ్వర్యంలో నిర్వహించిన"ప్రొఫెషనల్ కోర్ట్ ఆఫ్ ఎథిక్స్" అవగాహన సదస్సుకు విశిష్ట అతిథిగా కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నవంబర్ 6 లోపు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకుని రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.

## విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా రంగాల్లో రాణించాలి

### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

బుధవారం కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్లో గ్రంథాలయం ప్రారంభించిన అనంతరం విద్యార్థులు బూట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.

ప్రస్తుత సమాజంలో క్రీడాకారులకు కొరత ఉందని. చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు, గౌరవం, ఉన్నత ఉద్యోగాలు దక్కుతాయన్నారు.కష్టాన్ని నమ్ముకుని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. క్రీడా పాఠశాల విద్యార్థులకు ప్రతివారం తప్పనిసరిగా ఒక సందేశంత్మక సినిమా చూపించాలని అధికారులకు సూచించారు.త్వరలో క్రీడా పరికరాలు, దుస్తులు అందిస్తామన్నారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. తక్కువ సమయంలో సమాజంలో గౌరవం సంపాదించాలంటే క్రీడలను ఎంచుకోవడమే మార్గం అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, పాఠశాల హెచ్ఎం లీలా ప్రసాద్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు యస్.జి.ఎఫ్ జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

బ్యాడ్మింటన్ చాలా విశిష్టమైన క్రీడా అని,విలువైన క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపుతో



పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారని చెప్పారు. ఈ క్రీడా ద్వారా ప్రత్యేకంగా శారీరక దేహదారుద్యాన్ని పెంపొందించుకోవచ్చని మరియు రోజువరి కార్యకలాపాలను ఎటువంటి అలసట లేకుండా చేసుకోగలుగుతామని చెప్పారు. ఈ క్రీడ పట్ల దృష్టి సారించడానికి పాఠశాలలోని అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేసి చేయూతనిస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలోని డా బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి యస్.జి.ఎఫ్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి హర్షిత్, 9వ తరగతి, మీనకేతన్, 9వ తరగతి, ప్రసన్నకుమార్, 9వ తరగతి, రవి కార్తిక్, 9వ తరగతి, సుశాంత్, 10వ తరగతి లు అండర్ 17 బాలుర విభాగం, సంజన, 9వ తరగతి, హిరన్య, 10వ తగతి అండర్ 17 బాలికల విభాగం, తనీష్ రెడ్డి, 8వ తరగతి అండర్ 14 బాలుర విభాగం, మేఘన, 8వ తరగతి అండర్ 14 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి త్వరలో నిర్వహించబోయే పోటీలలో పాల్గొనడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ విజేతలందరికి పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలు అందజేసి చక్కని ప్రణాళికలను రూపొందిచుకొని అపూర్వ విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

## వరంగల్ ప్రాంతీయ ఉప మార్కెటింగ్ సంచాలకులు పద్మావతి

జమ్మికుంట, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి

పత్తి రైతులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు



జమ్మికుంట పత్తి మార్కెట్లో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు వరంగల్ ప్రాంతీయ ఉప మార్కెటింగ్ సంచాలకులు వి. పద్మావతి అన్నారు. జమ్మికుంట పత్తి మార్కెట్లో బుధవారం సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరలపై పత్తి కొనుగోలు చేయుటకుగాను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో పత్తి మార్కెట్ యార్డునందు మరియు మార్కెట్ కమిటి పరిధిలోని (7) జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేయడం జరిగిందన్నారు. రైతులు సి.సి.ఐ. కి పత్తి అమ్ముకునే సమయంలో తప్పనిసరిగా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకి తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,521/-లు పొందాలన్నారు. తేమ శాతము 8% నుండి 12% మధ్యలో ఉన్న పత్తిని మాత్రమే సి.సి.ఐ. కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. 12% మించిన పత్తిని సి.సి.ఐ. కొనుగోలు చేయదని తెలిపారు. నీళ్ళు చల్లిన, రంగు మారిన పత్తిని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయరని అన్నారు. రైతు గుర్తింపు కొరకు ఆధార్ కార్డు (జిరాక్స్ కాపి), పట్టాదారు పాసు పుస్తకము కొత్తది (కొత్తది మంజూరి కాని యెడల పాత పుస్తకము) జిరాక్స్ కాపి వెంట



తీసుకురావాలన్నారు.

కె.వై.సి. చేయబడిన బ్యాంకు ఖాతా పుస్తకములోని మొదటి రెండు పేజీలు, పేరు, ఫోటో, ఖాతా నెంబరు, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ఇతర వివరములు ఉండే విధముగా జిరాక్స్ కాపీ తప్పకుండా తీసుకురావాల్సి ఉంటుంది అన్నారు. పత్తి అమ్ముకునే సమయములో ఆధార్ ప్రమాణికము చేయవలసి ఉన్నందున, బయోమెట్రిక్ వేలిముద్ర, ఫోటో తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. పత్తి పంట కొనుగోలు ప్రక్రియ ముగిసిన తదుపరి, ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే సి.సి.ఐ. వారు డబ్బులు జమ చేయుదురు. అలా ఆధార్ బ్యాంకు ఖాతా అనుసంధానం కానిచో డబ్బులు జమ చేయడం జరగదు అన్నారు. రైతులు తమ పత్తిని గ్రామాలలోని దళారులకు, మధ్యవర్తులకు తక్కువ ధరలకు అమ్ముకొని ఆర్థికంగా నష్టపోవద్దని, నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డునకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలన్నారు. ఈ కార్యాక్రమంలో డి.ప్రకాశ్, జిల్లా మార్కెటింగ్ అధికారి, రమేశ్ బాబు రెవిన్యూ డివిజనల్ అధికారి హుజూరాబాద్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేశం జమ్మికుంట, కాటన్ జిన్నింగ్ మిల్లర్లు, అడిదారులు, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో గెలిపించండి ఎమ్మెల్సీ పదవికి వన్నెతెస్తా

### తన విద్యసంస్థ ల్లో చాలా మంది నిరుపేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించా
### పెండింగ్ డీ ఏల విడుదల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...
### ఉద్యోగులకు నగదు రహిత హెల్త్ స్కీమ్ అమలుకు కృషి
### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కరీంనగర్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ ప ట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులు, ఎలక్ట్రిసిటీ ఇంజనీర్లు , చార్టెడ్ అకౌంట్ ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.ఈ నెల 26న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.317 జివో తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు.ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు.నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్ కో డిపార్ట్మెంట్ లో ఏఈ ల కొరత తీవ్రంగా ఉందని వాటి భర్తీకి కృషి చేస్తానని అన్నారు. గతంలో పట్టభద్రుల ఓట్లతో గెలిచిన వారందరూ రాజకీయాలకే పరిమితమయ్యారని. నిరుద్యోగ యువత, పట్టభద్రుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిస్వార్థంగా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని తాను



34 ఏండ్లుగా విద్యారంగంలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించి వేల మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చానని వెల్లడించారు.తన విద్యాసంస్థలలో చాలా మంది నిరువిద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించి ఉచిత విద్యతోపాటు.వసతులు కూడా కల్పించానని. ప్రస్తుతం తాను చేసిన మంచి పనుల డాటా తన వద్ద లేదని భవిష్యత్తులో కూడా తన దృష్టికి వచ్చిన నిరుపేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పిస్తానని వెల్లడించారు.

# పెండింగ్ డీ ఏ లు వెంటనే విడుదల చేయాలి

### డిటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సార్ల సంపత్

ఇల్లందకుంట,అక్టోబర్23,ప్రజాజ్యోతి :



ప్రభుత్వ ఉద్యోగులందరికి పెండింగ్ లో ఉన్న మూడు డీ ఏ లను తక్షణమే చెల్లించాలని ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు 3రోజుల్లో జరిగే క్యాబినెట్ సమావేశంలో దీపావళి కానుకగా మూడు డీ ఏ లను ప్రకటించాలని డిటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సార్ల సంపత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు..ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్ మెంట్ తో పీఆర్ సీ నివేదికను తెప్పి%శీ%చుకొని అమలుకు చర్యలు వేగవంతం చేయాలని అన్నారు.. పెండింగులో ఉన్న మెడికల్, సరెండర్, జీ పీఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులను వెంటనే చెల్లించాలి.ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీ పీ ఎస్ ను రద్దు చేసి ఓ పీ ఎస్ ను అమలు చేయాలని,317 జీ ఓ బాధితుల సమస్యను పరిష్కరించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ఈ ఎచ్ ఎస్ అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## డిమాండ్స్ డే" విజయవంతం

హుజురాబాద్, అక్టోబర్23,ప్రజాజ్యోతి

జాయింట్ కౌన్సిల్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ కేంద్ర సంఘాల పిలుపుమేరకు అక్టోబర్ 23, 24, 25 తేదీల్లో మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని తపాలా కార్యాలయాల ముందు డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఉకంటి మహేందర్ తెలిపారు.. ఈ సందర్భంగా ప్రధాన తపాల కార్యాలయం ఎదుట పోస్టల్ ఉద్యోగులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి డిమాండ్స్ డే సందర్భంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి మహేందర్



మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి యూనిఫైడ్ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, వెంటనే ఎనిమిదవ వేతన కమిటీని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏర్పాటు చేయాలని, 2023 పోస్ట్ ఆఫీస్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని,ఎన్ ఎఫ్ పి ఈ ఏ ఐ పి ఈ యూ గ్రూప్ -సి సంఘాలకు రాంచీ హైకోర్టు ద్వారా తేదీ 12-04-2024 రోజున ఇచ్చిన కోర్టు తీర్పు ను అమలు పరిచి, సంఘాలకు పూర్వ పద్ధతిలో గుర్తింపును కొనసాగించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో గ్రూప్ సి నాయకులు పి అమర్నాథరెడ్డి, సిహెచ్ ప్రవీణ్, ఏ సందీప్, ఎస్ వేణుగోపాల్, ఎం శ్రీనివాస్,గ్రూప్ డి నాయకులు పోస్టుమాన్ డివిజన్ కార్యదర్శి బానోతు తిరుపతి నాయక్, ఏ సత్యం,ఎస్ హరీష్, జిడిఎస్ నాయకులు ఈ బి సతీష్, ఏం స్వామి, రాజేష్, శివాజీ, ఆపూర్వ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే ప్రభుత్వం పై మిలిటెంట్ పోరాటాలే

### ఫీజు బకాయిల విడుదల చేయకుండా రేవంత్ రెడ్డి జాప్యం
### విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం
### ఫీజు బకాయిలు 2 రోజుల్లో విడుదల చేయకపోతే సచివాలయం ముట్టడే
### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మిలిటెంట్ పోరాటాలు చేస్తామని,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రావడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహకారం ఉందన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని, ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని, సచివాలయం ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు.బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్యార్థులు తెలంగాణ చౌక్ నుండి ర్యాలీగా కలెక్టరేట్ కి వెళ్లి అక్కడ గేటు ముందు బైఠాయించాడం జరిగింది. దాదాపు అర్థగంట సేపు నినాదాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది,ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటనీ , గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు , నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని రాష్ట్రంలో విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ కి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు




బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామరాపు వెంకటేష్, మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్,కేశబోయినా రాము,కనకం సాగర్, లద్దునూరి విష్ణు, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, కౌశిక్, ఛత్రపతి, వినయ్,శ్రావణ్,ఈశ్వర్,రిషి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అంగీకారంతోనే పట్టా పాస్ బుక్ లా జారీ

- ఎంజాయ్మెంట్ సర్వే పై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలి
- రామగిరి మండల పర్యటనలో జిల్లా కలెక్టర్ కోయ.శ్రీహర్ష

రామగిరి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :



రైతుల అంగీకారంతోనే పట్టా పాస్ బుక్ లా జారీకీ ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ.శ్రీహర్ష రైతులకు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ.శ్రీహర్ష మండలంలోని రాజాపూర్, బుధవారం పేట గ్రామాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రెవెన్యూ రికార్డు లు సరిచేయడానికి మండలంలోని బుధవారం పేట, రాజాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 700 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేశామని, గ్రామంలో పూర్తి చేసిన ఎంజాయ్ మెంట్ సర్వే పై రైతులు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా దరఖాస్తు ద్వారా తెలియజేయాలని సూచించారు. రైతుల అంగీకారం తో సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు జారీ చేయుటకు గాను తహసీల్దార్, ఆర్.డి.ఓ.కు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, రామగిరి మండల తహసీల్దార్ రాంచంద్రరావు, ఆర్ఐ నిహారిక, సీనియర్ అసిస్టెంట్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ యస్వంత్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యా గౌడ్ అధిక సంఖ్యలో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కష్టపడే వారికి పదవులు వాటంతటవే వస్తాయి: ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ ,అక్టోబర్ 23, ప్రజా జ్యోతి: పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు అవే వస్తాయని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలం దామరచర్ల ఫంక్షన్ హాల్లో ఇటీవల జిల్లా దిశా కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడిన బొర్రా సురేష్, లలిత దంపతులను ను ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపియంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయని తెలిపారు. బొర్రా సురేష్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని కితాబులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, గుగులోతు బాబు, సారేపల్లి శేఖర్ ,ఫజల్ భక్ష్, నరసింహారావు ,అన్వర్, బుంగబాబు, కృష్ణవేణి, రుక్మిణి, ఆలకుంట రాందాస్, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బహుళ విషయాలపై అవగాహన కలిగి ఉండాలి

చంద్రుగొండ, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:
విద్యార్థులు బహుళ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్లో డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ సెయింట్ జోసఫ్ విద్యార్థులు పాల్గొనగా చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న, సిబ్బంది



హాజరయ్యారు. ప్రధానంగా విద్యార్థినీ విద్యార్థులు సైబర్ క్రైమ్, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు సంబంధ పదార్థాలైన గంజాయి ,నిషేధిత గుట్కాలు తీసుకోవడం ద్వారా వచ్చే అనర్థాలను తెలియజేశారు. ఈవిటీజింగ్ చేసేవారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై గంజి స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కేటీఆర్ కలిసిన బిఆర్ఎస్ నేతలు

భద్రాచలం, అక్టోబర్ 23 ప్రజాజ్యోతి :
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో భద్రాచలానికి చెందిన నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను శాలువాతో సత్కరించి భద్రాద్రి రామయ్య ప్రసాదం, ప్రతిమను అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో స్థానిక పరిస్థితులు, పార్టీ పరిస్థితులపై చర్చించారు.



రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ విజయం సాధించేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## గుణాత్మక విద్యను పెంపొందించుకోవాలి

### -పాఠశాలల సందర్శనలో ఎంఈవో రమా

భద్రాచలం, అక్టోబర్ 23 ,ప్రజాజ్యోతి :
విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేయాలని భద్రాచలం ఎంఈవో తోటమళ్ల రమా అన్నారు. బుధవారం పట్టణంలోని జగదీష్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ-1 పరీక్షల తీరును గమనించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయులందరూ ప్రతిరోజూ డైరీ రాయడాన్ని అభినందించారు. విద్యార్థుల ఆన్లైన్ అటెండెన్స్ నిర్వహణ బాగుందని, ఉపాధ్యాయులు ఉదయం 10 గంటల్లోగా ఎస్ఆర్ఎస్ అటెండెన్స్ ను నమోదు చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం రాజా శ్రీనివాస్ ను అభినందించారు .మండలంలో అన్ని పాఠశాలలు తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే మీ ఎమ్మెల్యే మీ ఊరికి

చంద్రుగొండ ,అక్టోబర్ 23, ప్రజా జ్యోతి: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మీ ఎమ్మెల్యే మీ ఊరికి కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. బుధవారం చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే జారే విస్తృత పర్యటన చేసి 22 కల్యాణ లక్ష్మి, 10 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని శీతాయిగూడెం, దామరచర్ల, అయ్యన్నపాలెం ,రాజీవ్ నగర్, చంద్రుగొండ, తిప్పనపల్లి ,రేపల్లెవాడ, తుంగారం, పోకల గూడెం, మంగయ్య బంజర, రావికంపాడు గ్రామాలలో పర్యటించి కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు తెలుసుకునేందుకే ఆ గ్రామాలలో మంజూరైన సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. గతంలో తాసిల్దార్ కార్యాలయం లేదా ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులను పిలిపించి చెక్కులు అందజేసే విధానానికి బదులుగా ఆయా గ్రామాలకు



వెళ్ళటం ద్వారా ఆ గ్రామాలలోని సమస్యలను తెలుసుకోవచ్చని అందుకనే ఈ వరవడిని ఎంచుకున్నట్లు తెలిపారు. దామరచర్ల నుండి సీతయ్య గూడెం వెళ్ళు మార్గంలో ఎద్దుల వాగుపై ఉన్న లో లెవెల్ బ్రిడ్జి స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి అరవై లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. తరచుగా ప్రమాదాలకు గురవుతున్న మద్దుకూరు, దామరచర్ల మూల మలుపులు వద్ద తగు చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. అనంతరం దారం గోవిందరెడ్డి, సారేపల్లి శేఖర్, సయ్యద్ రసూల్ , గాదే శివప్రసాద్,



ఇటీవల భద్రాద్రి జిల్లా విశాఖ కమిటీ సభ్యులుగా ఎన్నికైన బొర్రా సురేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జిల్లా రైతు సమితి సభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు భోజ్యనాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోతు బాబు, నరసింహారావు, అన్వర్, బుంగ శ్రీను ,బడుగు శంకర్, అంతటి రామకృష్ణ , వసీం పాషా ,కడియాల పుల్లయ్య, ఆలకుంట రాందాస్, బొర్రా లలిత కృష్ణ వేణి,రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం... కారాదు ప్రమాదం

## కూలీల ప్రాణాలతో ఆటోల చెలగాటం

## మినీ బస్సులను తలపిస్తున్న ఆటోలు

## ఏజెన్సీ వ్యాప్తంగా ఇదే తంతు

**వారంతా రెక్కడితే గాని డొక్కా ఆడని నిరుపేద కూలీలు. నిత్యం పొట్టకూటి కోసం దూర గ్రామాలకు పనులు చేసుకోవడానికి ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆటో, బొలెరో వాహనాల డ్రైవర్స్ పరిమితికి మించి కూలీలను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. భద్రాచలం ఏజెన్సీలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలలో నిత్యం కనిపించే ఇటువంటి ఘటనలపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం..**

భద్రాచలం, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి) :
ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణాలు సాగుస్తుండడం, సదరు ప్రయాణాల కారణంగా ప్రమాదాల బారిన పడడం నిత్యం జరుగుతూనే ఉంది. బుధవారం భద్రాచలం ఏజెన్సీలోని భద్రాచలం, చర్ల ప్రధాన రహదారిపై ఓ ప్రైవేట్ వాహనం 50 మందికి పైగా రోజువారి కూలీలను తరలిస్తున్న ఘటన ప్రజాజ్యోతికి ఎదురైంది. పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిసిన.., పలువురు డ్రైవర్లు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. 50 మందికి పైగా కూలీలతో వెళుతున్న ప్రైవేటు వాహనం నడిపే డ్రైవర్ ఏ మాత్రం ఆదమరిచిన కూలీల ప్రాణాలు అంతే సంగతులని చెప్పనవసరం లేదు. ఇటువంటి సంఘటనలు భద్రాచలం ఏజెన్సీలో నిత్యం జరుగుతూనే ఉండగా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అరలక్షకు పైగా ఆటోలు:-**

భద్రాచలం ఏజెన్సీలోని మారుమూల గ్రామాల నుంచి రాకపోకలు సాగించేందుకు వీలుగా ఆర్టీసీ పరంగా సరిపడా బస్సులు లేవు. ఇప్పటికీ కొన్ని పల్లెలకు బస్సులు నడవలేని పరిస్థితి ఉంది. దీంతో ఆయా ప్రాంతాల నుంచి వెళ్లేవారు నిత్యం ఆటోలు, జీపులపై ఆధారపడుతున్నారు. గత ఐదేళ్లతో పోలిస్తే ఆటోల సంఖ్య 30 శాతానికి పైగా పెరిగింది. వీటితోపాటు భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సైతం పలు టాటా మ్యాజిక్ లు రోజు భద్రాద్రి ఏజెన్సీ రోడ్లపై పరుగులు పెడుతుంటాయి. ఒక భద్రాద్రి ఏజెన్సీలోనే సుమారు అరలక్షల పైగా ఆటోలు, ప్రైవేటు వాహనాలు ఉన్నట్లు తెలుస్తుంది. వీటికి తోడు భద్రాద్రి ఏజెన్సీలోని ఇసుక లారీల బెడద ఉండనే ఉంది.

**అంతటా ఉల్లంఘన:-**

ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులను తరలించేందుకు



పలు నిబంధనలు ఉన్నాయి. ఆటో, సదరు ప్రైవేటు వాహన సామర్థ్యం ప్రకారం ముగ్గురు, ఐదుగురు చొప్పున ప్రయాణికులను తీసుకెళ్లవచ్చు. జీపుల్లోనూ ఆరుగురికి మించి ఎక్కించరాదు. ఇందుకోసం సంబంధిత వాహనాలపై నలుపురంగుతో ప్రయాణికుల సంఖ్య రాసి ఉంటుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా తప్పనిసరిగా నిబంధనలు పాటించాల్సిన ఆటోవాలాలు ఏమాత్రం లెక్కచేయట్లేదు. ముగ్గురిని తరలించాల్సిన ఆటోలో పది మందిని, ఐదుగురును తరలించాల్సిన వాటిల్లో 15 మందిని తీసుకెళ్తున్నారు.

**దృష్టి అవసరం..**

గ్రామీణ ప్రాంతాల్లో నడిచే ఆటోల్లో ఎక్కువగా సౌండ్ సిస్టంలు ఏర్పాటు చేస్తున్నారు. పాటలు వినే ఆసక్తిలో డ్రైవింగ్ పై దృష్టి పెట్టట్లేదు. వెనుకాల నుంచి వచ్చే వాహనాలు ఓవర్ టెక్ చేసేందుకు శబ్దం వేసినా వినపడని పరిస్థితులు ఉంటున్నాయి. అంతేకాకుండా ఆటో వెనుకాల నుంచి వచ్చే వాహనాలు కనిపించేలా వెనుకభాగంలో ఎలాంటి ఫ్లెక్సీలు, చిత్రాలు ఏర్పాటు చేయకూడదు. కొందరు ఆటోవాలాలు వాహనం వెనకాల పూర్తిగా మూసి ఉంచితే మరికొందరు తమకు ఇష్టమైన హీరోలు, సినిమాల పోస్టర్లు వేస్తున్నారు. ఇటువంటి విషయాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి :
భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతా





రాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## అగ్ని బాధిత కుటుంబానికి నిత్యాసరాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే

భద్రాచలం అక్టోబర్ 23 ప్రజా జ్యోతి :
దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామ పంచాయతీ పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులు వాగే




సత్యం కుటుంబానికి భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ అందించిన నిత్యావసర వస్తువులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్ రావు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, తెల్లం నరేష్, వాగే ఖాదర్ బాబు, కృష్ణమూర్తి, వాగే రాజేశ్వరి, గజేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

టేకులపల్లి,అక్టోబర్23,ప్రజాజ్యోతి :
మండలంలోని గోలియాతండ గ్రామ పంచాయతీ గోలియాతండలో డిఎంఫ్ టి నిధుల నుంచి మంజూరు అయినా10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక





ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై,సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తాము అని అన్నారు. వర్షాలు కురవడం వలన వరద ప్రవాహానికి కొట్టకపోయిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులు సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో 6 గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీవో గణేష్ గాంధీ, సిఐ సురేష్, బొడు ఎస్ఐ శ్రీకాంత్, కార్యదర్శి వీ.ప్రశాంత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య దేవా, మాజీ సర్పంచ్ బోడ నిరోషా,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ ఉపాధ్యక్షులు బండ్ల రజిని ,బోడ సరిత, బండ్లశ్రీనివాస్, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్,సంజయ్, మంగీలాల్ నాయక్,సర్దార్,రవి,సామినేని సాయి,అఫ్రోజ్ పాషా, మధురెడ్డి, శంకర్, రేఖ శివాజీ, పోషాలు, ఉండేటి ప్రసాద్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కల్లోజి మాతృమూర్తి మరణం పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి :
కొత్తగూడెం ప్రముఖ జర్నలిస్ట్ కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల మరణించారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలోని ఆమె స్వగృహంలో చిత్రపటానికి డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



శ్రీనివాసరావు నివాళులర్పించారు. శ్రీనివాస్ కు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

**పాల్వంచ క్రషర్ యజమాని దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల:**

పాల్వంచ క్రషర్ యజమాని పచ్చవ వెంకటరత్నం ఇటీవల మరణించారు. బుధవారం స్థానిక లారీ అసోసియేషన్ హల్ లో ఆయన దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని నివాళులర్పించారు.



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాజశ్యామలాంబ సహిత శత చండీ యాగంలో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి :
మండల పరిధిలోని బసవతారక కాలనీలోని హెచ్ -కన్వెంక్షన్ హల్ లో గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ రాజశ్యామలంబ సహిత శత చండీ పూర్వక మహా సుదర్శన యాగం బుధవారం నాల్గవ రోజు పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన కందాల ఆనంద్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో 40 మంది పూజారులు ఈ యాగ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాపర్తి వెంకటా చారి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డిలు అన్ని రంగాల్లో రాణించాలి..

## రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డికి రెడ్డిల ఘన సన్మానం..

చిగురుమామిడి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)
రెడ్డి సంఘం సభ్యులు సామాజిక,రాజకీయ,ఆర్థిక రంగాల్లో రాణించాలని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డి రెడ్డి ఐక్యవేదిక జిల్లా



ఉపాధ్యక్షుడిగా నియామకం అయినా సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక మండల సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ సన్మాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.పోటు మల్లారెడ్డిని వారి గృహంలో మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి సంఘం అధ్యక్షులు,సభ్యులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోటు మల్లారెడ్డి మాట్లాడుతూ తనను గౌరవించి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసిన జిల్లా సంఘానికి,మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి సంఘాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.రానున్న కాలంలో రెడ్ల పేదల పక్షాన ఉంటానని,వారికీ కావలసిన మౌలిక అవసరాల కోసం తన వంతు సహాయ సహకారాల అందిస్తానని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రెడ్డిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా నాయకులు కంది తిరుపతిరెడ్డి,శ్యామకుర సంపత్ రెడ్డి, కాలువల రాజేశ్వర్ రెడ్డి,గునుకుల రాజేశ్వర్ రెడ్డి,పోటు సమ్మిరెడ్డి,వివిధ గ్రామాల రెడ్డి సంఘం అధ్యక్షులు పరిపాటి జయపాల్ రెడ్డి,పీచు తిరుపతిరెడ్డి,సింగిరెడ్డి స్వామిరెడ్డి, జంగా రాజిరెడ్డి,నల్లాల మధుసూదన్ రెడ్డి,కూతురు సంపత్ రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,కాటం సంజీవరెడ్డి,కాటం రవీందర్ రెడ్డి,నాగెల్లి రాజిరెడ్డి,వంగాల లక్ష్మారెడ్డి,సుధాకర్ రెడ్డి,రాజిరెడ్డి,పీచు మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:
హైదరాబాద్‌లో బుధవారం పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ ప్రథమ సమావేశం జరిగింది.



కమిటీ సభ్యులైన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి హాజరయ్యారు. మంత్రి శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డంప్రసాద్, శాసనమండలి స్పీకర్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కమిటీ చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సభ్యులైన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు తదితరులు పాల్గొన్నారు. స్పీకర్లతోపాటు, కమిటీ చైర్మన్‌కు ఎమ్మెల్యే సంజీవరెడ్డి పుష్పగుచ్చాలను అందజేశారు.

# నేడు చెక్కుల పంపిణీ

నారాయణఖేడ్,అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:



నారాయణఖేడ్, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:నిజాంపేట్ మండలాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయని లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈనెల 24న గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు క్యాంపు కార్యాలయం ఒకప్రకటనలో తెలిపింది. ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తనచేతుల మీదుగా చెక్కులను అందజేస్తారని పేర్కొంది. లబ్దిదారులు హాజరుకావాలని కోరింది.

# మెదక్ పట్టణంలో తొలగించిన ధ్యాన్చంద్ విగ్రహానిపునర్ ప్రతిష్ఠించాలి

లేకుంటే ఆందోళనకు సిద్ధం

మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ

అక్టోబర్ 23 రామాయంపేట ప్రజా జ్యోతి
గత 16 సంవత్సరాల క్రితం క్రీడా సంఘాలు క్రీడా స్ఫూర్తి కోసం 15 సంవత్సరాల క్రితం



ఎంతో ప్రతిష్ఠంగా మెదక్ ఇందిరాగాంధీ స్టేడియం ముందు ప్రపంచ హాకీ లెజెండ్ భారతరత్న ధ్యాన్చంద్ విగ్రహాన్ని నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేశారు కానీ గత నాలుగు సంవత్సరాల క్రితం అకారణంగా డీఎంసీ అధికారులు విగ్రహం ఉన్న చోట క్లాక్ టవర్ నిర్మిస్తామంటూ విగ్రహాన్ని తొలగించడం జరిగింది కనీసం విగ్రహానికి ఏం నష్టం జరగకుండా తొలగించిన బాగుండేదని మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ ఒక ప్రకటన అన్నారు విగ్రహాన్ని చేతులు కాళ్లు విరగట్టి స్టేడియం యొక్క మూలకు వేయడం జరిగింది మళ్లీ పునర్ ప్రతిష్ఠిస్తామని క్రీడా సంఘాలు యువజన సంఘాలు అడిగినప్పుడు చెప్పిన అధికారులు విగ్రహాన్ని పూర్తిగా విడగొట్టి ఒక మూలన పడి వేయడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు వెంటనే విగ్రహాన్ని నేల లోపల కొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త జిల్లా వ్యాప్త ఆందోళనలకు ముందుకెళ్తామని ఆయన హెచ్చరించారు

# కార్మికులకు ఒప్పంద పత్రాలు అందజేత

పటాన్ చెరు/అక్టోబర్23 (ప్రజాజ్యోతి)
ఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడలోని రాం పెక్స్ పరిశ్రమ కార్మికులకు, రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మెరుగైన ఒప్పందాన్ని కుదుర్చారు, ఒప్పంద పత్రాలను కార్మిక శాఖ అధికారి రవీందర్ సమక్షంలో కార్మికులకు అందజేశారు, అనంతరం కార్మిక శాఖ అధికారి రవీందర్ ను,పరిశ్రమ ప్రతినిధుల ను ఘనంగా



సన్మానించారు ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు శర్మ,రాజు, సంపత్,కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎం పి డి ఓ లను ఆదేశించారు. బుధవారము



కాన్ఫరెన్సు హాలు జిల్లాలోని అందరు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ల తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీడీఓ లు, వైద్యాధికారులను ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావలసిన మౌలిక వసతులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ గురించి అనేక సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో స్లాబ్ పై నీరు నిలవడం, స్లాబ్ నుండి నీరు లీక్ కావడం, పగుళ్లు మరియు ఇతర సివిల్ పనులు ఏవైనా చేయించాల్సిన అవసరం ఉంటే నీటి సరఫరా తో పాటు డ్రైనేజ్ వ్యవస్థలో సమస్యలు ఉన్నట్లయితే వాటి రిపేరు కొరకు వెంటనే ఎస్టిమేషన్ వేసి పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు కావలసిన కనీస సౌకర్యాలైన వీల్ చైర్స్, పేషంట్ వెయిటింగ్ ఏరియాలో కుర్చీలు ఇతర ఫర్నిచర్ అవసరం ఉన్నట్లయితే తెలియచేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఎలక్ట్రికల్ రిపేర్స్ ఉంటే చేయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు మరియు హాలొజన్ లైట్లు డి ఆర్ డి ఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఇతర ఏ విధమైన సివిల్ వర్క్స్, కార్పెంటర్ వర్క్స్ ఉన్నట్లయితే అన్ని పనులకు సంబంధించిన ఎస్టిమేషన్లను ఎంపీడీవోలకు గాని లేదా కలెక్టర్ కార్యాలయంలో గాని అందజేయాలని ఆదేశించారు. ఈ జూమ్ మీటింగ్ లో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) సుధీర్ ,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

## క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి

(ప్రజా జ్యోతి అక్టోబర్23/ తలకొండపల్లి)
తలకొండపల్లి మండల పరిధిలోని బుధవారం చుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు కీర్తిశేషులు వీరబొమ్మ నారాయణ కీర్తిశేషులు వీరబొమ్మ లింగమ్మ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ వీరబొమ్మ బిక్షపతి సభ్యులు వీరబొమ్మ రామ్మోహన్ లు సమకూర్చిన రూ.6000 వాటర్ ట్యాంకును స్కూల్ ప్రధానోపాధ్యాయులు మూడవత్ పాండు కి అందజేశారు.స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. పాండు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్ పసుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బాలబాలికలు ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించినప్పుడే ఉన్నత శిఖరాలను అందుకుంటారని క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలోనే పాఠశాలలకు నిరంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అండగా ఉంటుందని ఆయన అన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చుటకు లైన్స్ క్లబ్ సభ్యులు ఎప్పుడూ ముందుంటారని ఆయన అన్నారు.ఈ మధ్యకాలంలో తలకొండపల్లి హై స్కూల్ కు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు దోమ మోహన్ రెడ్డి తలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.50 వేలు సమకూర్చినందుకు ఆయనను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడినటువంటి విద్యను అందించాలని విద్యార్థినీ విద్యార్థులు బాల్య దశలోనే సంస్కృతి, సభ్యత సంప్రదాయాలు గురువుల పట్ల గౌరవభావన కలిగించేటట్లు చూసే బాధ్యత వారిదేనని ఆయన అభివర్ణించారు. స్కూళ్లు విద్యార్థినీ విద్యార్థులు అంటే తమకు అమితమైన అభిమానమని అన్నారు. క్షేత్రస్థాయిలో 16 జిల్లాలకు ఆర్జేడిగా వ్యవహరించిన అనుభవం ఉన్నట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినీలు భావి పౌరులుగా ఎదిగి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆయన తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన,వక్తృత్వ పోటీలునిర్వహించి ప్రత్యేక బహుమతులు సమకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలపై ఉన్న సమస్యల ను తన దృష్టికి తెస్తే క్లబ్ సభ్యులు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఇంతకు క్రితమే మండల ప్రాథమిక పాఠశాల తలకొండపల్లిలో వంటగది మరమ్మత్తుకై లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో పద్నాలుగు వేల



రూపాయలను సమకూర్చి ఇచ్చినట్లు ఆయన తెలిపార. ఈ కార్యక్రమంలో లయన్ ఏమిరెడ్డి పాండురంగా రెడ్డి లక్ష్మా రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ కె,రామ్ రెడ్డి,జిల్లా చైర్మన్లు ఏం, చంద్రశేఖర్,ఏం. అంజయ్య,ఓంకారం, లయన్ సభ్యులు ఏమి రెడ్డి పాండురంగారెడ్డి,ఏ. శేఖర్ రెడ్డి,పాండురెడ్డి, మధుసూదన్ రెడ్డి, పెంటారెడ్డి,మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య,రామ్మోహన్, హాజరైనట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు,స్కూల్ ఉపాధ్యాయులు సాయిబాబా, సాయికుమార్,విద్యార్థి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

- ముగ్గురు కలిసే పల్లపు సాయిలిని హత్య చేశారు.
- పాత కక్షలే హత్యకు కారణాలు
- నాలుగు ఇంచుల గోడ గొడవే హత్యకు కారణమైంది
- తొడబుట్టిన అన్నదమ్ములే హత్య చేశారు

మల్లాపూర్ అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:
మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో జరిగిన హత్య కేసుని పోలీసులు చేదించారు. దానికి సంబంధించిన వివరాలు డిఎస్పి ఉమామహేశ్వరరావు బుధవారం వెల్లడించారు. మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో ఈ నెల 20న జరిగిన పల్లపు సాయిలు(36) అనే వ్యక్తిని హత్య చేసిన నిందితులను పట్టుకున్నట్లు మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు డీఎస్పీ కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మృతుని తమ్ముళ్లయిన పల్లపు చందు,పల్లపు చిన్ని, గొల్ల సోమయ్య అనే వారితో మృతుడు పల్లెపు సాయిలుకు గత కొద్ది రోజులుగా భూ ఆస్థి వివాదం,ఇంటి స్థలంలో కొన్ని సంవత్సరాల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరినొకరు కొట్టుకొని మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదు అయ్యాయని తెలిపారు. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ కూడా పెట్టారు.ఐనా కక్ష పెంచుకొని మృతుడు పల్లపు సాయిలు ఒంటరిగా ఉన్న సమయాన్ని చూసిన దానవేణి(గొల్ల) సోమయ్య, చందు,చిన్ని స్థానిక గోదావరి బ్రిడ్జి వద్దకు ద్విచక్ర వాహనంపై చేరుకున్నారు. అనంతరం గొడవపడి సాయిలుని నెట్టివేయగా కింద పడిపోయాడు. దాంతో వారి వెంట తెచ్చుకున్న కత్తితో నరకడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతుని భార్య



నవ్య ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం మల్లాపూర్ శివారులోని కనకసోమేశ్వర గుడి వద్ద ఉన్నారనే సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు, హత్యకు ఉపయోగించిన తల్వార్ (కత్తి) స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి, మెట్ పల్లి ఎస్ఐ లు చిరంజీవి, రాజు, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బిగ్ 'సి' లో "దీపావళి డబుల్ ధమాకా ఆఫర్స్"

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల లోనే నెంబర్.1 మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ 'సి'... దీపావళి పండుగ సందర్భంగా డబుల్ ధమాకా




దీపావళి డబుల్ ధమాకా ఆఫర్లను ఆవిష్కరిస్తున్న బిగ్ 'సి' సంస్థ ఫౌండర్ మరియు సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి

ఆఫర్లను ప్రకటించింది. సంస్థ ఫౌండర్ & సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి ఈ ఆఫర్ల వివరాలను వెల్లడించారు. ఈ దీపావళి పండుగ సందర్భంగా బిగ్ సి లో మొబైల్ కొనుగోలుపై.. నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

మొబైల్ కొనుగోలుపై.. నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లు

1) ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10,000 వరకు విలువగల మొబైల్ ప్రొటెక్షన్ ఉచితం.
2) ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.12వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్.
3) ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.5,999 వరకు విలువగల ఒక ఖచ్చితమైన బహుమతిని కూడా అందిస్తామని ఆయన తెలిపారు.
4) ఎలాంటి వడ్డీ మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.

పైన తెలిపిన ఆఫర్లతోపాటు VIVO, OPPO, MI, REALME మొబైల్స్ కొనుగోలుపై లక్కీ డ్రా లో కార్లు, బైక్స్, మొబైల్స్ & మరెన్నో బహుమతులు గెలుచుకునే గొప్ప అవకాశం.

ఈ దీపావళి ఆఫర్ల తో పాటు క్రింద చూపబడిన ఆఫర్లు కూడా అన్ని బిగ్ సి షోరూమ్ లలో అందుబాటులో కలవు.

ASSURED BUY BACK OFFER
JODI OFFER
SMART TV OFFER
BRANDED ACCESSORIES పై 51% వరకు డిస్కౌంట్

అంతే కాకుండా ఎ.టి.యం కార్డుపై ఎలాంటి వడ్డీ మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్టాప్, ఎయిర్ కండీషనర్ లు కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పండుగను, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడం బిగ్ సి' ఆనావాయితీ అని, అలాగే ఈ దీపావళి సందర్భంగా కూడా ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోందని ఆయన తెలిపారు. ప్రజానీకమంతా ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పిల్లలలో ఎముకలు కీళ్ల ఆరోగ్య అవగాహన సదస్సు

కేశంపేట అక్టోబర్ 22 ప్రజా జ్యోతి
జీమూస్ హోమియోపతి మెడికల్ కాలేజీ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో కేశంపేట మండల పరిధిలోని సంగం గ్రామంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి శకుంతల అధ్యక్షతనలో పిల్లలకు ఎముకలు కీళ్ల ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జీమూస్ కాలేజ్ పిడియ ట్రిక్స్ పీజీ బృందం గర్భిణి బాలింతల పిల్లల్లో వచ్చే ఎముకలు కీళ్ల సంబంధించి వచ్చే వ్యాధి లక్షణాల గురించి వివరించారు అదేవిధంగా అనువైన పరీక్షలు నిర్వహించారు తద్వారా పిల్లలలో తరచుగా కాల్షియము లోపం వల్ల వచ్చే ఎముకల రుగుమతులను గూర్చి వివరించారు వ్యాధి పరిస్థితిని ముందుగానే గుర్తించవచ్చు అన్నారు పిల్లలు మరియు వారి కుటుంబంలో వ్యాధి బారిన పడిన వారిని ముందస్తుగా గుర్తించడం వల్ల పిల్లల వ్యాధి నీ తగ్గించుకోవచ్చు అన్నారు అక్టోబర్ నెలలో డౌన్ సింద్రోం అవగాహన నెలగా పాటిస్తారు వారు పిల్లల యొక్క ముఖ్యమైన లక్షణాలను గురించి మాట్లాడారు వివిధ చికిత్సలు హోమియోపతి మందులతో వారిని ఎలా నిర్వహించాలి తద్వారా వారు స్వతంత్రులుగా వారిలో దాగి ఉన్న ప్రతిభ పై దృష్టి పెట్టాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్యకృష్ణ గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసు అంగన్వాడి టీచర్లు శశికళ శివలీల ఏఎన్ఎం వీణ ఆశా వర్కర్లు జిముస్ టీజీ డాక్టర్లు సమీరా సూచి లహరి రూబియా అభినయ తో పాటు అంగన్వాడి పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు ప్రజలు పాల్గొన్నారు

# ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్సపై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు



ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు. బ్రిక్స్ భాగస్వామ్య దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేందుకు ఇండియా సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్నెస్‌బర్గ్ సమ్మిట్‌లో అంగీకరించిన సిద్ధాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్‌ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశర చేశారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న బ్రిక్స్ దేశాల 16వ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. సరిహద్దు గస్తీపై జరిగిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం ఇరు దేశాల ప్రాధాన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల తర్వాత అధికారికంగా సమావేశం అవుతున్నాం. భారత్–చైనా సంబంధాలు ఇరు దేశాల ప్రజలకే కాకుండా ప్రపంచ శాంతి, సుస్థిరత, పురోగతికి ఎంతో ముఖ్యమని విశ్వసిస్తున్నాం. గత నాలుగేళ్లుగా సరిహద్దులో తలెత్తిన సమస్యలపై ఇటీవల వచ్చిన ఏకాభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాం. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం మన ప్రాధాన్యంగా ఉండాలి. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం అనేవి మన సంబంధాలకు ప్రాతిపదికగా ఉండాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మోదీ–జిన్‌పింగ్‌లు అధికారికంగా చర్చలు జరపడం ఇదే తొలిసారి. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో వీరి భేటీ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# దూసుకొస్తున్న దావా తుఫాన్

కేంద్రాల్లో రైళ్ల రాకపోకల సమాచారం కోసం 17 నగరాలు/పట్టణాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 200 రైళ్ల సర్వీసులను రద్దు, దారిమళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఈ తుపానుతో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే 23వ తేదీ నుంచి 25 వరకు జరగాల్సిన పరీక్షలన్నింటినీ రద్దు చేసింది. ఈ నెల 27న జరగాల్సిన ఒడిశా సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షను సైతం వాయిదా వేశారు. కొత్త తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, ఈ నెల 24, 25 తేదీల్లో నందన్‌కానన్ జూ, బొటానికల్ గా÷–డ్గ÷న్‌లకు సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. అలాగే, నేటి నుంచి ఈనెల 25 వరకు సిమిలిపాల్ టైగర్ రిజర్వ్, భితార్కనిక జాతీయ పార్కులను మూసివేస్తున్నట్లు తెలిపారు. తుపాను సమయంలో మూగ జీవాలకు ఆశ్రయం కల్పించాలని మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతువులు ఏవైనా గాయపడినట్లు గుర్తిస్తే.. 1962 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్



రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు ప్రతిష్టలు దెబ్బతిన్నాయని, పబ్లిసిటీ కోసమే ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. కేటీఆర్ వెంట సాక్షులు దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, బాల్కసుమన్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నాంపల్లి కోర్టుకు వచ్చారు. కేటీఆర్‌తో పాటు దాసోజు శ్రవణ్ వాంగ్మూలాలు నమోదు చేసిన నాంపల్లి కోర్టు.. మిగిలిన సాక్షుల వాంగ్మూలాలను ఈనెల 30న నమోదు చేయనుంది.

మంత్రి కొండా సురేఖ తన పరువు, ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా మాట్లాడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు తెలిపారు. తనపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి ప్రత్యేక కోర్టును ఈ సందర్భంగా కేటీఆర్ అభ్యర్థించారు.

# బిసి సమస్యలకోసం పార్లమెంట్ ముట్టడి

చేస్తామని ప్రకటించారు. జాతీయ బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల నాయకులతో బుధవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్రం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ అంటే అంబాని, ఆధాని కాదని, దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన బహుజనులను బాగుచేయడమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నంద గోపాల్, ఉదయ్, నీల వెంకటేశ్, రాఘవ, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967